

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ

26 అక్టోబర్ 2022 బుధవారం - అమరావతి

సంపుటి : 1 సంచిక : 247

## వివేక హంతకులను కాపాడుతున్న జగన్‌రెడ్డి

- టీడీపీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు



7

## లోపాలను సరిచేస్తా... ప్రగతిపథంలో నడిపిస్తా!

### బ్రిటన్ నూతన ప్రధాని సునాక్ తొలి పలుకులు

"ఇప్పుడు దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కోవిడ్ అనంతర కల్లోలం ఇంకా కొనసాగుతూనే ఉంది, తనకన్నా ముందటి ప్రధాని చేసిన పొరపాట్లను సరిచేయటానికి ప్రయత్నిస్తా.. అయితే ఆమె కావాలనో, దురుద్దేశాలతోనో ఆ తప్పులు చేయలేదు... అవి పొరపాట్లు మాత్రమే" అని బ్రిటన్ నూతన ప్రధాని రిషి సునాక్ పేర్కొన్నారు. తాజా మాజీ ప్రధాని లిజ్ ట్రస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక వ్యవస్థలో మార్పు తీసుకురావటానికి లిజ్ ట్రస్ ఎంతో కృషిచేశారు, కానీ కొన్ని పొరపాట్లు జరిగాయని అన్నారు. బ్రిటన్ రాజు మూడో చార్లెస్ ను కలిసిన తర్వాత సునాక్ ఇంగ్లండు ప్రధానిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

4





## ఆడబిడ్డలకు శాపంగా మారిన సైకో సీఎం అసమర్థత

- తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత




8

## సిగ్గులేని బతుకులు

### 1 అమర్, 2 పదవులు, 3 కార్యాలయాలు!!

- ఎపిపై విషం చిమ్మిన అమర్‌కు రెండుపదవులా?
- ఇచ్చినోడికి, తీసుకున్నోడికి ఇద్దరికీ సిగ్గులేదా?
- మూడేళ్లుగా ఆయన ఇచ్చిన సలహాలేమిటి?
- వ్యతిరేక మీడియాను అణగదొక్కడమే ఎజెండా
- జగన్ కి జర్నలిజాన్ని తాకట్టుపెట్టి గురివిందకబుర్లు
- తెలంగాణా నుంచి బకాయిలపై నోరుమెదపరా?

5



## సీఐడీ చీఫ్ పని అమాయకుల్ని హింసించడమేనా?

- మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్



9

# మహాపురుషుడి మైలురాళ్లు




## అనితరసాధ్యుడు

ఇందిరాగాంధీ మరణానంతరం జరిగిన 1984 ఎన్నికలో దేశం మొత్తం కాంగ్రెస్ పవనాలు వీచినా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అన్నగారి సారథ్యంలో తెలుగుదేశం పార్టీ 35 లోక్‌సభ స్థానాలు కైవశం చేసుకొని పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష పాత్ర నిర్వహించింది. ఒక ప్రాంతీయ పార్టీ పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష పాత్ర నిర్వహించడం చరిత్రలో ఇప్పటి వరకు ఇతరులకి సాధ్యంకాని అపూర్వ విజయం అది ఒక్క అన్నగారికే సాధ్యం.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ




## ప్రత్యేక తరగతులు

గణితంలో వెనుకబడిన 2,75,702 మంది విద్యార్థులకు 7,746 పాఠశాలల్లో ప్రత్యేక బోధన ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రతిభను పెంచారు

మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



"ప్రజాస్వామ్య వ్యవస్థలో
ప్రజలే సర్వానికీ అధినేతలు"
#100YearsOfNTR #NTRLivesOn




మైనారిటీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : ఏటా రూ.2,500 కోట్లు కేటాయింపు
122
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
మైనారిటీ సంక్షేమం కోసం
ఏడాదికి రూ.100 కోట్లు
కూడా ఖర్చు చేయలేదు.
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# లోపాలను సరిచేస్తా... ప్రగతిపథంలో నడిపిస్తా!


## బ్రిటన్ నూతన ప్రధాని సునాక్ తొలి ప్రసంగం

లండన్: "ఇప్పుడు దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కోవిడ్ అనంతర కల్లోలం ఇంకా కొనసాగుతూనే ఉంది, తనకన్నా ముందటి ప్రధాని చేసిన పొరపాట్లను సరిచేయటానికి ప్రయత్నిస్తా.. అయితే ఆమె కావాలనో, దురుద్దేశాలతోనో ఆ తప్పులు చేయలేదు...అవి పొరపాట్లు మాత్రమే"అని బ్రిటన్ నూతనప్రధాని రిషి సునాక్ పేర్కొన్నారు. తాజా మాజీ ప్రధాని లిజ్ ట్రస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక వ్యవస్థలో మార్పు తీసుకురావటానికి లిజ్ ట్రస్ ఎంతో కృషిచేశారు, కానీకొన్ని పొరపాట్లు జరిగాయని అన్నారు. బ్రిటన్ రాజు మూడో చార్లెస్‌ను కలిసిన తర్వాత సునాక్ ఇంగ్లండు ప్రధానిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ప్రధాని అధికారిక నివాసం 10 డౌనింగ్ స్ట్రీట్ వద్ద సునాక్ దేశ ప్రజలనుద్దేశించి తొలి అధికారిక ప్రసంగం చేస్తూ... లిజ్ చేసిన పొరపాట్లను సరిచేయటానికి కన్జర్వేటివ్ పార్టీ నాయకుడిగా, ప్రధానమంత్రిగా తనను ఎన్నుకున్నారని చెప్పారు. ఆ పని తక్షణమే మొదలవుతుందని అన్నారు. తాను ఆర్థికమంత్రిగా ఉన్నపుడు ప్రజలు, వ్యాపారులను కాపాడటానికి పలు పథకాల ద్వారా తాను చేయగలిగిందంతా చేశానని చెప్పారు. "ఇప్పుడు



మనం ఎదుర్కొంటున్న సవాళ్ల విషయంలోనూ అదే పద్ధతిలో పనిచేస్తాను. తర్వాతి తరం వారిపై తీర్చలేని అప్పుల భారం లేకుండా చూస్తాను" అని సునాక్ పేర్కొన్నారు. "నేను మన దేశాన్ని మాటలతో కాకుండా చేతల్లో ఐక్యం చేస్తాను. మీకు సేవ చేయటానికి అనునిత్యం పని చేస్తాను" అని హామీ ఇచ్చారు. బోరిస్ జాన్సన్ ప్రధానమంత్రిగా పనిచేసిన కాలంలో అద్భుత విజయాలు సాధించారని రిషి ప్రశంసించారు. తన ప్రభుత్వం అన్నిస్థాయిల్లోనూ నిబద్ధత, నైపుణ్యత, పారదర్శకతతో పని చేస్తుందని చెప్పారు.నేను మీ విశ్వాసాన్ని సంపాదించు కోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తానని తెలిపారు. మరింత బలమైన జాతీయ ఆరోగ్య పథకం, ఉత్తమమైన స్కూళ్లు, సురక్షితమైన వీధులు, సరిహద్దుల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, సైనిక బలగాల బలోపేతం వంటివాటికి కృషిచేస్తానని సునాక్ ప్రతిజ్ఞ చేశారు. కోవిడ్ వల్ల, యుక్రెయిన్ యుద్ధం వల్ల తలెత్తిన పరిస్థితులు ఎంతకష్టంగా ఉన్నాయో తనకు పూర్తిగా తెలుసునని రిషి సునాక్ చెప్పారు. దేశాన్ని భవిష్యత్తులోకి నడిపించటానికి సిద్ధంగా ఉన్నాను. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అవసరాలకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. తన పార్టీలో అత్యుత్తమ విధానానికి ప్రాతినిధ్యం వహించేలా ప్రభుత్వాన్ని నిర్మిస్తానని చెప్పారు. మనం ఉమ్మడిగా అద్భుతాలు సాధించగలమని యుకె నూతన ప్రధాని రిషి సునాక్ పేర్కొన్నారు.

## బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌కు చంద్రబాబు శుకాంక్షలు



అమరావతి, అక్టోబరు 25(చైతన్యరథం): భారత సంతతికి చెందిన రిషి సునాక్ బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రిషి సునాక్ బ్రిటన్ ప్రధానికావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తంచేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులకు ఇది గర్వకారణమన్నారు. బ్రిటన్‌ను ముందుకు నడిపించడానికి సిద్ధమైన రిషికి అభినందనలు తెలిపారు.

# రిషి సునాక్‌కు అభినందనల వెల్లువ

## చారిత్రాత్మక మైలురాయి అన్న బైడెన్

### ఇది మాకు ప్రత్యేక దీపావళి: మోడీ

లండన్: బ్రిటన్ నూతన ప్రధాని రిషీ సునాక్‌ను ప్రపంచదేశాల అధిపతులు అభినందనలతో ముంచెత్తారు. ప్రధానమంత్రిగా రిషి సునక్‌ను ప్రపంచ నాయకులు స్వాగతించారు. బ్రిటన్ నూతన ప్రధానిగా భారతీయ వారసత్వం కలిగిన సునాక్ నాయకత్వం వహించడం "గ్రౌండ్‌బ్రేకింగ్ మైల్ స్టోన్" అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. భారత ప్రధాని మోడీ సునాక్ అధికారికంగా బాధ్యతలు చేపట్టవరకు వేచిచూడలేదు. సోమవారమే ఆయన ట్విట్టర్ ద్వారా సునాక్‌కు అభినందనలు చెబుతూ ఇది తమకు ప్రత్యేక దీపావళి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. "మీరు యుకె ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రపంచ సమస్యలపై కలిసి పనిచేయడానికి నేను ఎదురుచూస్తున్నాను" అని మోడీ పేర్కొన్నారు. "మన చారిత్రాత్మక సంబంధాలను ఆధునిక భాగస్వామ్యంగా మార్చుకుంటున్నందున, యుకె భారతీయుల జీవన వారధికి ప్రత్యేక దీపావళి శుభాకాంక్షలు" అన్నారాయన.

## గ్రౌండ్ బ్రేకింగ్ మైల్ స్టోన్: బైడెన్

బిడెన్ 'గ్రౌన్‌బ్రేకింగ్' ప్రధానిని స్వాగతించారు

సునాక్‌ను ప్రధాన మంత్రిగా నియమించడానికి ముందే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ శుభాకాంక్షలు చెబుతూ బ్రిటన్‌కు భారతీయ వారసత్వం ఉన్న వ్యక్తి నాయకత్వం వహించడం గ్రౌండ్‌బ్రేకింగ్ మైల్ స్టోన్ అని అన్నారు. ఇది చాలా ఆశ్చర్యకరమైనది, అద్భుతమైన మైలురాయి అని బైడెన్ సోమవారం వైట్ హౌస్‌లో భారతీయ దీపావళి పండుగ వేడుకల్లో అన్నారు.

## బలమైన భాగస్వామ్యం ఆశిస్తున్నాం: జెలెన్స్కీ

తాము యుకె నూతన ప్రధాని సునాక్ ద్వార బలమైన భాగస్వామ్యం కోరుకుంటున్నట్లు ఉక్రేనియన్ అధ్యక్షుడు వ్లాడిమర్ జెలెన్స్కీ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. బ్రిటీష్ సమాజం, మొత్తం ప్రపంచం ఎదుర్కొంటున్న అన్ని సవాళ్లను సునాక్ విజయవంతంగా అధిగమించగలడని తాను ఆశిస్తున్నానని అన్నారు. రష్యా ఫిబ్రవరి దండయాత్రకు వ్యతిరేకంగా కైవ్ అత్యంత బలమైన మద్దతుదారుల్లో ఒకరిగా ఉన్న లండన్‌తో నెలల తరబడి ఉక్రేనియన్-బ్రిటిష్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పాడు.

## కలసి సవాళ్లను ఎదుర్కొందాం: ఫ్రాన్స్

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ స్పందిస్తూ ఉక్రెయిన్‌లో యుద్ధం నేపథ్యంలో ఐరోపా, అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలతో సహా ప్రస్తుత సవాళ్లను పరిష్కరించడానికి మేము కలిసి పని చేద్దామని ట్వీట్ చేశాడు.

## సహకారానికి సిద్ధం: ఇటలీ

ఇటలీలో కొత్తగా నియమితులైన ప్రధాన మంత్రి జార్జియా మెలోని మాట్లాడుతూ, సాధారణ సవాళ్లపై సునాక్, అతని క్యాబినెట్‌తో సహకరించడానికి తాను ఆసక్తిగా ఉన్నానని తెలిపారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కోసం, భాగస్వామ్య విలువల కోసం నిలబడతానని తెలిపారు.

## సానుకూల సంబంధాలు: ఈయు

బ్రిటన్‌తో బ్రెక్సిట్ అనంతర సంబంధాలపై యూరోపియన్ యూనియన్ పాయింట్‌మ్యాన్ మారోస్ సెఫ్‌కోవిక్ మాట్లాడుతూ ఈయు- యుకె సానుకూల సంబంధం వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగి ఉందని అన్నారు. ఈయు సభ్యుడైన ఐర్లాండ్‌తో బ్రిటీష్ ప్రావిన్స్ ఉత్తర ఐర్లాండ్ యొక్క భూ సరిహద్దు వివాదాస్పద సమస్యతో సహా మా ఒప్పందాలకు సంబంధించి పూర్తి భాగస్వామ్యానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## మేమేమీ ఆశించడం లేదు: రష్యా

క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాస్కోలో మాట్లాడుతూ యునైటెడ్ కింగ్‌డమ్, రష్యా మధ్య సంబంధంలో ఏ విధమైన ముందస్తు షరతులు, ఆధారాలు లేదా భవిష్యత్తులో ఏదైనా సానుకూల మార్పులు వస్తాయని మేము ఆశించడం లేదని అన్నారు.

## స్వాగతిస్తున్నాం: నైజీరియా

నైజీరియా అధ్యక్షుడు ముహమ్మద్ బుహారీ మాట్లాడుతూ యుకె ప్రధాని సునాక్ బ్రిటీష్-ఆసియా సంతతికి చెందిన మొదటి ప్రధానమంత్రిగా, సుమారు 200 సంవత్సరాల్లో అత్యంత పిన్నవయస్కుడిగా కామన్వెల్త్‌లో చరిత్ర సృష్టించారు. మైలురాయి ముఖ్యంగా యువకులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. ఉగ్రవాదం, ఆహార అభద్రత, శక్తి, వాతావరణ మార్పులతో సహా సవాళ్లను పరిష్కరించడానికి బ్రిటన్‌తో మా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మేము ప్రయత్నిస్తున్నామని బుహారీ పేర్కొన్నారు.

- ఏపిపై విషం చిమ్మిన అమర్‌కు రెండుపదవులా?
- ఇచ్చినోడికి, తీసుకున్నోడికి ఇద్దరికీ సిగ్గులేదా?
- మూడేళ్లుగా ఆయన ఇచ్చిన సలహాలేమిటి?
- వ్యతిరేక మీడియాను అణగదొక్కడమే ఎజెండా
- జగన్‌కి జర్నలిజాన్ని తాకట్టుపెట్టి గురివిందకబుర్లు
- తెలంగాణా నుంచి బకాయిలపై నోరుమెదపరా?

# సిగ్గులేని బతుకులు!

## 1 అమర్, 2 పదవులు, 3 కార్యాలయాలు!!



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ పై విషం చిమ్ముతూ తెలంగాణాలో భావోద్వేగాలు రెచ్చగొట్టడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. విభజన తర్వాత నవ్యాంధ్ర ప్రదేశ్ లో అధికారపగ్గాలు చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వంపై నిత్యం దుమ్మెత్తిపోస్తూ జర్నలిజాన్ని జగన్ రెడ్డికి తాకట్టుపెట్టిన ఘనుడాయన. ప్రతిపక్షంలో ఉండగా జర్నలిస్టు ముసుగులో ఆయన అందించిన సేవలకు గాను ముఖ్యమంత్రి జగన్ ఆయనకు ఏకంగా రెండుపదవులు కట్టబెట్టారు. ఆయన పేరు దేవులపల్లి అమర్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ, అంతర్జాతీయ మీడియా సలహాదారుడు. విభజన సమయంలో యావత్ ఆంధ్రప్రదేశ్ పైన, ఆంధ్రప్రాంత పాలకులపైన అమర్ చేసిన వ్యాఖ్యలకు మరొక సిఎం అయితే ఆయనను రాష్ట్రంవైపు కూడా రానీయకూడదు. కానీ ఇక్కడ ఉన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. తమకు ఇష్టులైన వారికి పదవి కట్టబెట్టాలనుకుంటే ఎవరేమనుకున్నా డోంట్ కేర్. అందునా ఒకటి కాదు ఏకంగా రెండు సలహాదారు పదవులను ఆయనకు కట్టబెట్టారు. రాష్ట్రానికి సంబంధంలేకపోగా ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రాంత ప్రయోజనాలను దెబ్బతీసిన అమర్ కు మీడియా సలహాదారుతోపాటు మరో కీలకమైన ఎపి జెన్కోకు ఆయన డిప్యూటీ సలహాదారు హోదా కల్పించారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రాంతంపై విషం చిమ్మిన అమర్ కు రెండు పదవులివ్వడమే కాదు. ఆయనకు కేబినెట్ ర్యాంకు ఇచ్చి ఎపిలో ఒకటి, హైదరాబాద్ లో ఇంకొకటి, ఢిల్లీలో మరొకటి ఏకంగా మూడు క్యాంపు కార్యాలయాలను ఇచ్చి సకల సౌకర్యాలు సమకూర్చారు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.

### మూడేళ్లుగా మీడియా సలహాదారుగా చేసిందేమిటి?

కేబినెట్ ర్యాంకు సౌకర్యాలను అనుభవిస్తూ మూడేళ్లుగా జాతీయ, అంతర్జాతీయ మీడియా సలహాదారుగా వ్యవహరిస్తున్న దేవులపల్లి అమర్ రాష్ట్ర ఖజనానుంచి నెలకు అక్షరాలా మూడున్నర లక్షల రూపాయల జీతభత్యాలు అందుకుంటున్నారు. బాధ్యతలు చేపట్టి మూడేళ్లు కాగా, ఇటీవలే ముఖ్యమంత్రి జగన్ ఆయన సేవలకు మెచ్చి పదవిని రెన్యువల్ కూడా చేశారు. మూడేళ్లుగా జాతీయ, అంతర్జాతీయ మీడియా సలహా దారుగా అమర్ ఇచ్చిన సలహాలు ఏమిటో ఆయనకు, జగన్ రెడ్డికి తప్ప మూడోకంటికి తెలియదు. రాష్ట్రంలో కొంతకాలం క్రితం జగన్ రెడ్డి ఏలుబడిలో జర్నలిస్టులు ఆందోళనకు దిగితే హుటాహుటిన విజయవాడకు వచ్చిన ఆయన అంతా తాను చూసుకుంటానని శల్యసారధ్యం చేసి మళ్లీ పత్తాలేకుండా పోయారు. ఇప్పటికీ ఆరోజు ఆయన ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలైన పాపాన పోలేదు. గత మూడేళ్లుగా తన అవినీతిని ప్రశ్నించే గళాల గొంతునొక్కుతూ తమకు నచ్చని ఎబిఎన్, టివి5 చానెళ్లపై అనధికార నిషేధం విధించిన జగన్ రెడ్డి ఏ ఎంఎస్ ఓ ఆపరేటర్ ఆ చానళ్లను ప్రసారం చేయరాదని హుకుం జారీచేశారు. ఎవరైనా పొరపాటున ప్రసారం చేస్తే మరుసటి ఆ ప్రాంత వైసిపి నేత వెళ్లి బెదిరింపులకు దిగడం నిత్యకృత్యంగా మారింది. జర్నలిస్టుకు రిటైర్ మెంట్ ఉండదని నీతులు చెప్పే అమర్... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎపియుడబ్ల్యుజె అధ్యక్షుడిగా, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. తమకు వ్యతిరేకంగా వార్తలు ప్రసారం చేసిన చానళ్లను నిలిపివేయడం జర్నలిజం గొంతునొక్కడమేనని యూనియన్ నేతగా పనిచేసిన అమర్ కు తెలియదా? తెలియకపోవడానికి ఆయన సాదాసీదా జర్నలిస్టుకాదు. 40ఏళ్లకు పైగా జర్నలిజాన్ని అవపోసన పట్టిన సీనియర్ పాత్రికేయుడు. రాష్ట్రంలో వ్యతిరేకంగా వార్తలు రాసిన విలేకరులపై దాడులు గత మూడేళ్లుగా నిత్యకృత్యంగా మారాయి. అంతకముందు చంద్రబాబు హయాంలో సాక్షికి సేవలందిస్తూ జర్నలిస్టు నేత ముసుగులో చిన్న సంఘటన జరిగినా ఒంటికాలితో రోడ్డుపైకి వచ్చే అమర్ ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదు? తమకు నచ్చని మీడియాను విజయవంతంగా తొక్కేయడానికి జగన్ రెడ్డికి అత్యద్భుతమైన సలహాలు ఇవ్వడానికి గాను జగన్ రెడ్డి ఏరికోరి తెచ్చుకున్న సలహాదారు ఆయన. ఒక్క మాటలో చెప్పాలంటే జర్నలిజం విలువలు ఏమైపోయినా జగన్ రెడ్డి కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యంగా పనిచేస్తున్నారు ద గ్రేట్ దేవులపల్లి అమర్. ఈయనతోపాటు మరో సలహాదారుగా నియమితులైన సీనియర్ పాత్రికేయుడు శ్రీరామచంద్రమూర్తి జర్నలిజం గొంతునులిమే సలహాలు ఇవ్వలేక పాపం పదవినే త్యాగం చేశారు.

### జెన్‌కోకు అమర్ ఇచ్చే సలహాలు ఏమిటి?

రాష్ట్ర విభజన సమయంలో ఏపీ ప్రజలపై రాయలేని భాషలో విరుచుకుపడిన పొరుగు రాష్ట్రానికి చెందిన దేవులపల్లి అమర్ కు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎపి జెన్ కో డిప్యూటీ సలహాదారుగా రెండో పదవి కూడా కట్టబెట్టారు. కేవలం బి.ఏ డిగ్రీ మాత్రమే చదివిన అమర్ కు విద్యుత్ రంగంపై కనీస అవగాహన లేకపోగా, ఆ వ్యవస్థలో లోటుపాట్లపై కనీసం ఓనమాలు కూడా తెలియదు. ఏరకంగా ఈయన సేవలు విద్యుత్ రంగంలో ఉపయోగపడుతాయని భావించారో ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ఎరుక. ఇప్పటికే మీడియా జాతీయ, అంతర్జాతీయ సలహాదారు పదవిలో ఉన్న ఆయనకు.. చీఫ్ సెక్రటరీ కంటే ఎక్కువ జీతం అందుతోంది. జీతభత్యాలు లేకపోయినా జెన్కోకు ఈయన వల్ల ఎంతైనా భారమే. ఏ ప్రయోజనాలను ఆశించి తెలంగాణాకు చెందిన ఈయనను ఎపి జెన్కో డిప్యూటీ సలహాదారుగా నియమించారో అర్థం కావడం లేదు. విభజనకు సంబంధించిన ఎపి జెన్కోకు తెలంగాణా ప్రభుత్వం సుమారు 5వేల కోట్లరూపాయల బకాయిలు ఉంది. నరనరాన తెలంగాణా భావజాలం వంటబట్టిన ఈయన ఎపి జెన్కోకు రావాల్సిన బకాయిలు రప్పించడానికి ఏవిధంగా పనిచేస్తారన్న కనీస స్పర్శ కూడా లేకుండా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈయనకు కీలకమైన జెన్కో సలహాదారు పదవి కట్టబెట్టారు. నెల్లూరు జిల్లాలో విజయవంతంగా నడుస్తున్న ఎపి జెన్కో పవర్ ప్లాంట్‌ను అడ్డంగా

(మిగతా వివరాలు 6వ పేజీలో)

# సిగ్గులేని బతుకులు!



ప్రైవేటీకరణ చేసేందుకు ప్రభుత్వం పూనుకుంది. ఆంధ్రప్రదేశ్ పొడగిట్టిన అమర్ సలహాలతో మొత్తం ఎపి జెన్కోను సర్వనాశనం చేయడానికి జగన్ రెడ్డి కంకణం కట్టుకున్నారా అన్న అనుమానం కలుగుతోంది. సాధారణంగా విద్యుత్ రంగంలో నిపుణులను ఈ పదవిలో నియమించాల్సి ఉండగా, ఏ నైపుణ్యం చూసి జగన్ రెడ్డి ఈయనను నియమించారో తెలియక విద్యుత్ రంగ నిపుణులు తలలు పట్టుకుంటున్నారు.

### అమర్ రాతలకు విశ్వసనీయత ఉందా?

వ్యక్తిగత స్వార్థం కోసం ముఖ్యమంత్రి జగన్ పాదాల చెంత జర్నలిజాన్ని తాకట్టుపెట్టిన దేవులపల్లి అమర్ తన నిజస్వరూపాన్ని బయటపెట్టేందుకు మరో పన్నాగం పన్నాడు. జగన్ రెడ్డి జమానాలో చేరిన తర్వాత ఈయన మాటలకు తెలంగాణా, ఎపిల్లో ఏ జర్నలిస్టు విలువ ఇవ్వకపోవడంతో సరికొత్త రూపంలో జనం ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. డేట్ లైన్ పేరిట ఈయన ఒక యూ ట్యూబ్ ఛానల్ ను స్టార్ట్ చేసి తమను, తమ ఛానల్ ను ఆశీర్వదించాలని జనం ముందుకు వచ్చాడు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆదేశాలమేరకు ప్రతిపక్ష నేతలపై విషం చిమ్మడమే ఆయన యూట్యూబ్ ఛానల్ ఏకైక లక్ష్యమని అందులో పెట్టిన రెండు, మూడు వీడియోల్లోనే తేలిపోయింది. జగన్ రెడ్డి పడేసిన రెండు సలహాదారు పదవులకు ఆయనకు స్వామిభక్తి చుపించుకుంటే ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ చరిత్రను వక్రీకరిస్తూ 1995లో తెలుగుదేశం పార్టీలో సంభవించిన పరిణామాలను వక్రీకరిస్తూ దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఈయన డేట్ లైన్ లో ప్రతిపక్షనేతపై విషం చిమ్ముతూ వీడియో ఫుటేజిలు పెడుతున్నారు. ఈ సందర్భంగా దేవులపల్లి అమర్ కు మేమొక సూటి ప్రశ్న వేస్తున్నాం. మీరు సంబంధిత వీడియోలో చెప్పిన వైశ్రాయ్ ఎపిసోడ్ నిజమైతే, మీరు నిజమైన జర్నలిస్టే అయితే ఆనాడు మీరు చీఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న ఆంధ్రప్రభలో ఆ కథనాన్ని ఎందుకు రాయలేకపోయారు? ఎందుకంటే అప్పటికీ మిమ్మల్ని ఇంకా జగన్ రెడ్డి ఆవహించలేదు కనుక. ఒకవేళ అప్పటికే మీ మనసులో చంద్రబాబుపై ద్వేషం గూడుకట్టుకొని ఉన్నా మీరు పనిచేస్తున్న ఇండియన్ ఎక్స్ ప్రెస్ గ్రూప్ మీ విషపురాతలను అంగీకరించబోదు కనుక. పైగా అమర్ తాజాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎవరి ప్రయోజనాలకోసమో పనిచేస్తున్నారని మరొక వీడియో కూడా చేశారు. మూడేళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రజల సొమ్ము అప్పనంగా తింటున్న మీరు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో చెప్పగలరా మిస్టర్ అమర్? మీ వీడియోలు, వ్యాఖ్యలు చూసి గురివిందలు కూడా సిగ్గుతో చితికిపోతున్నాయి. ఇకనైనా ఈ వక్రభాష్యాలు ఆపండి.

తెలుగుదేశం పార్టీ అధినేతలు చంద్రబాబు, లోకేష్ లపై అమర్, ఆయన కుటుంబసభ్యుల్లో అంతలేని ద్వేషభావం ఉంది. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా ఈయన పుత్రరత్నం దేవులపల్లి రాహుల్ ది వీక్ మేగజైన్ లో పనిచేస్తూ నాటి రాష్ట్ర మంత్రి లోకేష్ విశాఖ ఎయిర్ పోర్టులో 15లక్షల రూపాయల స్నాక్స్ తిన్నారంటూ విషపురాతలు రాశారు. ఈ తప్పుడు రాతలపై లోకేష్ న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేయడంతో ది వీక్ యాజమాన్యం చివరకు క్షమాపణలు చెప్పింది. ప్రతిపక్షనేతను బద్నాం చేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న అమర్ వంటి ఎల్లో జర్నలిస్టుల అడ్డగోలు రాతలను ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ సహించింది, భరించింది. ఇకపై అమర్ లాంటి మేకవన్నె పులులకు దీటుగా సమాధానం చెప్పేందుకు చైతన్యరథం సిద్ధంగా ఉంది.

# కష్టాల్లో మీడియా రంగం

- **బీఆర్ నాయుడు చేసిన తప్పేంటి?**
- **అమరావతి రైతులకు మద్దతు తెలపడం నేరమా?**
- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి, అక్టోబరు 25(చైతన్యరథం): ప్రజా స్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా రంగం ఏపీలో కష్టకాలంలో ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్న మీడియాపై జగన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. టీవీ 5చైర్మన్ బి.ఆర్ నాయుడుకి సీఐడీ నోటీసులు ఇవ్వడం జగన్‌రెడ్డి నియంత పాలనకు నిదర్శనమన్నారు. బి.ఆర్.నాయుడు చేసిన తప్పేంటని ప్రశ్నించారు. ఆయన ఏమైనా పాకిస్థాన్ బార్డర్ లోకి వెళ్లి ఉగ్రవాదులను కలిశారా అని అడిగారు. అమరావతి రైతులకు మద్దతు తెలపడం నేరమా అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతుల్ని నులిమేయాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. పాలనా వైఫల్యాలను దాచి పెట్టి జనాన్ని కుడి యడమల దగా చేయాలన్న దురుద్దేశ్యంతో మీడియాపై కక్ష సాధింపు



చర్యలకు దిగుతున్నారని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని తెలిపారు. జగన్‌రెడ్డి మూడున్నరేళ్లలో సీఐడీ నోటీసులకు ఏ4 పేపర్ల కోసం ఖర్చు చేసిన డబ్బులతో ఒక నెల పాటు రాష్ట్రం అంతా అన్న క్యాంటీన్లు నడపొచ్చన్నారు. జగన్‌రెడ్డి ఇకనైనా నియంత లక్షణాలు వీడి ప్రజా స్వామ్య పాలన అలవర్చుకోవాలని అచ్చెన్నాయుడు హితవు పలికారు.

### మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో శ్రీ కాళహస్తి ఆలయంలో

# భక్తులపై దాడి

(శ్రీకాళహస్తి, అక్టోబరు 25 (చైతన్యరథం): శ్రీ కాళహస్తి ఆలయం గ్రహణ సమయంలో స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులపై ఆలయం లో దాడి జరిగింది. గ్రహణ సమయంలో స్వామి వారిని దర్శించుకుంటే దోషాలు ఉండవని భక్తుల నమ్మకం. మంత్రి పెద్దిరెడ్డి ఇదే సమయానికి దర్శనానికి వచ్చారు.అప్పటికే గంటల తరబడి దర్శనం కోసము వేచిఉన్న భక్తులు తమను దర్శనానికి వదలాలని డిమాండ్ చేయడంతో ఘర్షణ జరిగింది. ఆలయ సిబ్బంది దురుసుగా ప్రవర్తించి భక్తులపై దాడి చేశారని భక్తులు వాపోయారు. ఆలయ సిబ్బంది,పోలీసులు,ఎం ఎల్ ఎ మధుసూదన్ రెడ్డి అనుచరులు దాడికి కారణం అని చెపుతున్నారు. మంత్రితో పాటు ఆలయపాలక మండలి సభ్యులు, అనుచరులు వెయ్యి మందికి పైగా దర్శనానికి వచ్చి కారణంగా భక్తులను నిలిపివేయడం వలన తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసహానికి లోనైన భక్తులు అగ్రహంతో ప్రశ్నించగా వారిపై దాడి చేసారు.ఇరు వర్గాలు ఘర్షణ పడ్డాయి. అక్కడ ఉన్న భక్తులు ఈ ఘటన పై తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. మంత్రి సమక్షంలో దాడి జరగడం అందరినీ మరింత అగ్రహానికి గురిచేసింది.

# వివేక హంతకులను కాపాడుతున్న జగన్‌రెడ్డి

- నైతిక బాధ్యత వహించి సీఎం పదవికి రాజీనామా చేయాలి
- చంద్రబాబు కుటుంబంపై చేసిన ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలి
- హంతకులతో కుమ్మక్కవడం పోలీస్ శాఖకే మాయనిమచ్చ
- టీడీపీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు

అమరావతి, అక్టోబరు 25(చైతన్యరథం): వైఎస్ వివేకానందరెడ్డిని చంపిన హంతకులతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కైందని సుప్రీం కోర్టులో దాఖలైన అఫిడవిట్‌కు జగన్మోహన్‌రెడ్డి నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని టీడీపీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు డిమాండ్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా...గొడ్డలిపోటును గుండెపోటుగా మార్చిచెప్పి, ఆ నెపాన్ని నారాసుర రక్త చరిత్ర అంటూ ప్రజలకు అబద్దాలు ప్రచారం చేసింనందుకు రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా జగన్ క్షమాపణలు చెప్పాలి. వివేక హత్యకేసు నిందితులతో రాష్ట్రప్రభుత్వం కుమ్మక్కైంది అనడానికి ముఖ్యమంత్రి వైఖరి, సీబీఐ అఫిడవిట్‌లోని అంశాలే నిదర్శనం. బాబాయ్ హత్యపై గతంలో అసెంబ్లీలో రెండు కళ్ల సిద్ధాంతాన్ని వల్లెవేసిన జగన్‌రెడ్డి, తాజాగా సుప్రీంకోర్టులో సీబీఐ దాఖలుచేసిన అఫిడవిట్‌పై ఏసమాధానం చెబుతాడని ప్రశ్నిస్తున్నాం. జగన్‌రెడ్డి నేత్రత్వంలో రాక్షసపాలన సాగుతోంది. వివేకానందరెడ్డి హత్య జరిగిన నాడు చంద్రబాబు, ఆయన కుటుంబంపై, టీడీపీ ప్రభుత్వంపై నారాసుర రక్తచరిత్ర అంటూ హత్యారోపణలు చేసిన జగన్ రెడ్డి, నేడు ఏ ముఖం పెట్టుకొని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నాడు? నైతిక విలువలకు తిలోదకా లిచ్చి, నవ్విపోదురుగాక నాకేంటిసిగ్గు అనే తీరుతో వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి వైఖరితో రాష్ట్రప్రతిష్ఠ మంటగలిసింది. జగన్‌రెడ్డి తన తల్లి విజయమ్మ కుటుంబం పక్షానఉన్నాడా? లేక భార్య భారతి కుటుంబం పక్షాన ఉన్నాడో తేల్చిచెప్పాలి. వివేక హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలం చూస్తే, ఏపీ ప్రభుత్వం హత్యకేసు నిందితులను కాపాడటానికి ప్రయత్నిస్తోందని రూఢి అవుతోంది. విచారణ సంస్థ సీబీఐ కూడా ఏపీ పోలీసులు, హత్యకేసు నిందితులను రక్షించడానికి పాటుపడుతున్నారనడం దేనికి సంకేతమో జగన్‌రెడ్డి చెప్పాలి.

### సీబీఐ అఫిడవిట్‌పై ఏం సమాధానం చెబుతావు జగన్‌రెడ్డి?

బాబాయ్ హత్యకేసుపై మీడియా, ప్రజలు కోడైకూస్తున్నా ముఖ్యమంత్రికి చీమకుట్టినట్టు కూడా లేదు. బాబాయ్ తనకు ఒక కన్ను అని, అవినాశ్‌రెడ్డి రెండో కన్ను అని గతంలో అసెంబ్లీలో హితోక్తులు చెప్పిన జగన్‌రెడ్డి, సీబీఐ సుప్రీంకోర్టులో దాఖలుచేసిన అఫిడవిట్‌పై ఏం సమాధానం చెబుతాడు? తన రెండు కళ్ల సిద్ధాంతంతో, పరోక్షంగా సీబీఐని కట్టడిచేసి, ఎవరిని కాపాడటానికి జగన్ ప్రయత్నించాడని ప్రశ్నిస్తున్నాం. హత్య జరిగిన రోజు ఘటనాస్థలంలో ఆధారాలను మాయంచేయడానికి ప్రయత్నించిన సీఐ శంకరయ్య సీబీఐకి 164 సీఆర్పీసీ స్టేట్‌మెంట్ ఇస్తానని చెప్పగానే



అతన్ని ప్రలోభపెట్టడానికి ప్రభుత్వ పెద్దలు ఎందుకు ప్రయత్నించారు? తూతూమంత్రంగా అతన్ని విధుల నుంచి తప్పించి, తరువాత పోస్టింగ్ ఇచ్చి, అతనిపై ఈగ వాలకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు కాపాడుతోంది? వై.ఎస్.సునీత దాఖలు చేసిన పిల్‌లోని అంశాలతో సీబీఐ ఏకీభవించడం దేనికి సంకేతం? ముఖ్యమంత్రి, రాష్ట్రప్రభుత్వం మూకుమ్మడిగా హంతకులతో చేయికలిపింది అనడానికి నిదర్శనంకాదా? ఈ హత్యకేసు విచారణ వేరే రాష్ట్రానికి బదిలీకావడం, ముఖ్యమంత్రి స్థానానికి, స్థాయికి అవమానం కాదా? ఏపీ పోలీస్ వ్యవస్థ పరువు ప్రతిష్ఠలకు మాయనిమచ్చ కాదా? తన తప్పుఒప్పుకొని, టీడీపీ అధినేత చంద్రబాబుకి, ఆయన కుటుంబానికి, తెలుగు ప్రజలందరికీ జగన్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలి. బాబాయ్ హత్య కేసును తేల్చలేని జగన్..రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు? ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి అనర్హుడు. తక్షణమే జగన్ తన సీఎం పదవికి రాజీనామా చేయాలని అర్జునుడు డిమాండ్ చేశారు.

# దారపనేని నరేంద్రను పరామర్శించిన ప్రముఖులు

గుంటూరు, అక్టోబరు 25(చైతన్యరథం): తెలుగు దేశంపార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర ను మంగళవారం పలువురు పరామర్శించారు. పరా మర్శించినవారిలో కొమ్మారెడ్డి పట్టాభిరామ్, డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కంచర్ల శ్రీకాంత్, కొమ్మారెడ్డి రాంబాబు, కిడారి శ్రావణ్, శ్రీధర్‌వర్మ, గురుమూర్తి, ఈరంటి వరప్రసాద్(బాబు), కొమ్మినేని కోటేశ్వర రావు, రాజపుత్ర సత్యన్ సింగ్, జస్వంత్, వినయ్, అమరావతి జేఏసీ గద్దే తిరుపతిరావు, స్వరాజ్యరావు, మందడం వీరాంజనేయులు, శేఖర్, ఫణి, రావెళ్ల వెంకటయ్య, పులివర్తి రాము తదితరులు ఉన్నారు.











# ఆడబిడ్డలకు శాపంగా మారిన సైకో సీఎం అసమర్థత

- బాధ్యత మరచిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ
- ప్రతిపక్ష నేతలకు నోటీసులివ్వడమే కమిషన్ పనా?
- ఆడబిడ్డ మానప్రాణాలకు ఖరీదుకట్టే దుస్థితిలో జగన్‌రెడ్డి
- తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత



అమరావతి, అక్టోబరు 25(చైతన్యరథం): ఆడబిడ్డలకు అన్నగా అండగా ఉంటానని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాటతప్పి మడమతిప్పాడని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మండిపడ్డారు. ముఖ్యమంత్రి అయ్యాక మహిళల రక్షణ గాలికొదిలేసి కిరాతకులు, నేరస్థులకు జగన్ అండగా నిలబడుతున్నాడని ధ్వజమెత్తారు. మంగళవారం జరిగిన జూమ్ సమావేశంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... రాష్ట్రంలో మహిళలపై రోజుకు సగటున 49నేరాలు జరుగుతున్నాయి. ఆడబిడ్డల రక్షణ విషయంలో జగన్‌రెడ్డి చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం దీనిని బట్టి చేసుకోవచ్చు. రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలం కావడం వల్లే మహిళలకు రక్షణ కరువైంది. ఇంటి నుంచి బయటకు వెళ్లి ఆడపిల్ల భద్రంగా తిరిగి వస్తుందన్న నమ్మకంలేని పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. ముఖ్యమంత్రి అసమర్థత, చేతకాని పాలన దీనికి కారణం. సైకో సీఎం అసమర్థత వల్ల రాష్ట్రం పూర్తిగా అధోగతిపాలైంది. అక్కచెల్లెమ్మలకు అండగా ఉంటానని వారిని నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి, నేడు రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డకు సమాధానం చెప్పాలి. సైకో సీఎం పాలనలో ఆడబిడ్డలపై 45 వేలకుపైగా నేర ఘటనలు జరిగాయి. లెక్కకు మిక్కిలిగా ఇన్నిదారుణాలు జరిగినా, ఏ ఒక్కదానిపైనా ఏనాడు ముఖ్యమంత్రి స్పందించింది లేదు. ఆడబిడ్డలకు రాష్ట్రంలో రక్షణ లేదని ప్రతిపక్షాలు, మీడియా మొత్తుకుంటున్నా, జగన్ రెడ్డి చెవికి ఎక్కడం లేదు.

ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ఆడబిడ్డలే దుర్మార్గుల దుశ్చర్యలకు బలైపోతున్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే కడప జిల్లా బద్వేల్ మండలంలో అనూష చనిపోయింది. పోస్ట్ మార్టమ్‌కు సంబంధించి ప్రాథమిక నివేదిక రాకుండానే అనూషది ఆత్మహత్య అని పోలీసులు ఎలా నిర్ధారిస్తారు? తమ బిడ్డను కోల్పోయిన అనూష తల్లిదండ్రులు, బంధువులు న్యాయం చేయమని రోడ్డెక్కినా జగన్‌రెడ్డి స్పందించలేదు. అనూష తల్లిదండ్రుల కడుపుకోతకు ఈ ముఖ్యమంత్రి అసమర్థత, పోలీసుల చేతగానితనం కారణం కాదా? ఒక్క అక్టోబరు నెలలో కేవలం 20 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై దురాగతాలకు సంబంధించి 17 సంఘటనలు జరిగాయి. ఆయా ఘటనల్లో జగన్‌రెడ్డి గొప్పగా చెప్పే వాలంటీర్ల ప్రమేయం కూడా ఉంది.

## జగన్ రెడ్డి సేవలో తరిస్తున్న పోలీసులు

ఈ నెలలోనే ఇన్నిదారుణాలు జరిగినా డీజీపీ ఎందుకు స్పందించడు? ఆయన కూడా పప్పెట్‌లా మారితే రాష్ట్రంలోని మహిళల పరిస్థితేమిటి? జగన్‌రెడ్డి, ఆయన వ్యవస్థపై ప్రజలకు నమ్మకం లేదు. జగన్ రెడ్డిపై భక్తితో ఆయన సేవలోతరిస్తూ, పోలీసులు కూడా వారిపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకుంటున్నారు. ఆడపిల్ల మానానికి రూ.5 లక్షలు, ప్రాణానికి రూ.10 లక్షలు ఖరీదు కట్టే దుస్థితిలో సీఎం జగన్ రెడ్డి, హెూం మంత్రి, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ఉన్నారు. సమయం, సందర్భం లేకుండా ఏదిపడితే అది మాట్లాడే స్థితిలో హెూం మంత్రి ఉన్నారు. ఆడబిడ్డలపై జరిగే దారుణాలు, వారి రక్షణపై స్పందించే స్థితిలో జగన్ రెడ్డిలేడు. గంజాయి, ఇతరమాదకద్రవ్యాలపై మాత్రమే ఆయన స్పందిస్తాడు.

## బూతుల గురించి ముఖ్యమంత్రి మాట్లాడటమా?

అవనిగడ్డలో బూతుల గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం నిజంగా సిగ్గుచేటు. జగన్‌రెడ్డి లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసి, వినరాని బూతులు వింటున్నందుకు నిజంగా ప్రజలు ఇప్పటికే సిగ్గుపడుతున్నారు. కేబినెట్‌లో బూతులు మాట్లాడని మంత్రి ఎవరైనా ఉన్నారేమో జగన్‌రెడ్డి చెప్పగలడా? ముఖ్యమంత్రి స్థానంలో ఉండి జగన్‌రెడ్డే, పబ్లిక్ మీటింగ్‌లో నా వెంట్రుక కూడా పీకలేరంటూ పిచ్చెక్కినట్లు మాట్లాడలేదా? బూతులు మాట్లాడేవారే.. వాటి గురించి మాట్లాడటం ఈ రాష్ట్రంలోనే చూస్తున్నాం. రాష్ట్రంలోని ఆడబిడ్డల కోసం, రాక్షసులతో పోరాడు తున్న ప్రతిపక్షాలకు మహిళాలోకమంతా మద్దతు ఇవ్వాలని అనిత పిలుపు ఇచ్చారు.

## మహిళాకమిషన్ పని చేసేది జగన్ రెడ్డి రక్షణ కోసమా?

రాష్ట్రంలోని మహిళల పరువుతీసేలా ఏపీ మహిళా కమిషన్ వ్యవహరిస్తోంది. మహిళల రక్షణ, వారికి న్యాయం కోసం చంద్రబాబు నాయుడు మహిళాకమిష న్‌ను ఏర్పాటు చేశారు. కానీ, రాష్ట్రమహిళా కమిషన్ 'జగన్ కమిషన్' లా మారిపోయింది. ఆడబిడ్డలకు న్యాయం చేయలేని మహిళాకమిషన్ పేరును జగన్ కమిషన్‌గా మారిస్తే మంచిది. మహిళలకు అన్యాయం జరిగితే స్పందించని వాసిరెడ్డి పద్మ, జగన్ రెడ్డిని, ఆయన సతీమణి గురించి మాట్లాడేవారిపై అత్యుత్సాహంతో స్పందిస్తోంది. చంద్రబాబుకి, పవన్ కల్యాణ్ కి నోటీసులు ఇవ్వడానికి మాత్రమే వాసిరెడ్డి పద్మకు సర్వాధికారాలుంటాయా? మహిళలకు న్యాయం చేయ డానికి ఆమెకున్న అధికారాలు, హెూదా పనికిరావా? అత్యాచారబాధితురాలిని పరామర్శించడానికి వెళ్లిన ప్రధాన ప్రతిపక్షనేతకు నోటీసులివ్వడం ఎలాంటి సర్వాధికారమో పద్మ సమాధానం చెప్పాలి. జనసేన నాయకుడు మహిళల గురించి తప్పుగా మాట్లాడారని ఆయనకు నోటీసులిచ్చామంటున్నారు. మహిళల్ని కించపరిచేలా మాట్లాడిన వారందరికీ పద్మ నోటీసులిచ్చు కుంటూ పోతే, వైసీపీ నేతలకు ఇవ్వడానికే బస్తాలకొద్దీ పేపర్లు కావాలి. వాసిరెడ్డి పద్మకు సర్వాధికారాలుంటే, ఆ అధికారంతో ఆమె జగన్‌రెడ్డికే తొలినోటీస్ ఇవ్వాలి. రెండో నోటీసు బూతులు మాట్లాడే మాజీ మంత్రి, ప్రస్తుత మంత్రులకు ఇవ్వాలి. తెలుగువారికి పవిత్ర మైన పండుగ సంక్రాంతికి క్యాసినోలు నిర్వహించి, ఆడబిడ్డలతో అర్థనగ్నప్రదర్శనలు ఇప్పించిన కొడాలి నానీకి నోటీసులు ఇవ్వాలి. నానీ చేసింది ఆడవాళ్లను అవమానించడం కాదా? వారిని అంగట్లో సరుకుగా మార్చడం నేరం కాదా? మహిళై ఉండి, ఆయన సిగ్గు మాలిన చర్యలను, క్యాసినో సంస్కృతిని సమర్థించిన రోజాకు నోటీసులివ్వాలి. పర్యాటక శాఖ అని బోర్డు పెట్టుకుని, ప్రజాధనంతో పర్యటనల్లో మునిగి తేలు తూ, నోరుతెరిస్తే బూతులు మాట్లాడే రోజాకు కచ్చితం గా నోటీసులు ఇవ్వాల్సిందే. గోరంట్ల మాధవ్ అర్ధ నగ్నప్రదర్శనలతో రాష్ట్రం పరువు తీసినప్పుడు పద్మకు నోటీసులు గుర్తురాలేదా? సర్వాధికారాలని విర్రవీగితే వాసిరెడ్డి పద్మకున్న అధికారమంతా, వైసీపీ వాళ్లకు నోటీసులు ఇవ్వడంతోనే సరిపోతుంది. ఆమె ఆడబిడ్డ లకు న్యాయం చేసేవారే అయితే, ఆడబిడ్డలపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి తెలుగుదేశంపార్టీ పుస్త కం ఇచ్చినప్పుడే స్పందించేది. ఆమెకు తెలిసిందల్లా చంద్రబాబు, లోకేశ్, ప్రతిపక్షాలపై పడి ఏడవడమే.

# సీఐడీ చీఫ్ పని అమాయకుల్ని హింసించడమేనా?

- జగన్‌రెడ్డి, సజ్జల చెప్పినవారిని అరెస్ట్ చేయడమేనా?
- అధికారంలో ఉన్నవారి ఆనందం కోసం పనిచేస్తున్న సీఐడీ
- అప్రతిష్ఠ మూటకట్టుకున్న సీబీఐ
- మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్



అమరావతి, అక్టోబరు 25(చైతన్యరథం): సీఐడీ విభాగం అధికారంలో ఉన్నవారి ఆనందం కోసం పని చేస్తోందని తెలుగుదేశంపార్టీ గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... అమాయకుల్ని, ప్రతిపక్ష నేతల్ని, ప్రభుత్వ పనితీరుని ఎత్తిచూపుతూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే వారిని సీబీఐ లక్ష్యంగా చేసుకుంటోంది. కోర్టు ఆదేశాలను బేఖాతరుచేస్తూ, పనిగట్టుకుని మరీ పగసాధిస్తోంది. రాష్ట్ర సీఐడీ పని తీరు చూస్తే రాష్ట్రంలో ఏ శాఖకు రానంత అప్రతిష్ఠ, చెడ్డపేరు వచ్చాయి. తప్పు(నేరం) లేకపోయినా, విచారణ పేరుతో జగన్‌రెడ్డి, సజ్జల చెప్పినవారిని సీఐడీ వేధిస్తోంది. సీఐడీ వారికి జీతాలు వైసీపీ నేతలు, ఆ పార్టీ నుంచి రావడంలేదు. వాస్తవాలు కప్పిపుచ్చి జనాల్ని మభ్యపెట్టడానికే సీఐడీ తప్పుడు ప్రకటనలు ఇచ్చింది. చేయాల్సిన దారుణాలన్నీ చేసేసి, సిగ్గులేకుండా అధికార పార్టీ నేతల్లా సీఐడీ విభాగం ఒక పత్రికా ప్రకటన ఇస్తేసరిపోతుందా?సీఐడీ విభాగాధిపతి రాజకీయాల్లోకి రావాలనుకుంటే, ఉద్యోగానికి రాజీనామా చేసి, నేరుగా రావచ్చు. చట్టబద్ధమైన పదవిలో ఉండి, అధికారంలో ఉన్నవారి ఆనందం కోసం పనిచేస్తూ, అమయాకుల్ని వేధించడం ఏమిటి? ముద్దాయిలకు నేరస్తులకు సీఐడీ చీఫ్‌కి తేడా తెలియదా? ఆయనపై కూడా కేసులున్నందున ఆయన కూడా నేరస్తుడేనా? ప్రభుత్వ పెద్దలు కాపాడతారన్న ధైర్యంతో ఇష్టానుసారం వ్యవహరిస్తూ చేస్తున్న తప్పుల నుంచి ఆయన ఎప్పటికీ తప్పించుకోలేరు.

## సీఐడీ పనిగట్టుకుని మోపే సెక్షన్లు కోర్టుల్లో ఎందుకు నిలబడటం లేదు?

ప్రభుత్వ పెద్దలు, పాలకులు చెప్పినట్లు నడవడమేనా సీఐడీ చెబుతున్న ఐపీసీ నిబంధన? ఐపీసీ సెక్షన్ 153(ఏ), 505(2) కిందనే ఎందుకు కేసులు పెడుతున్నారు?భావప్రకటనా స్వేచ్ఛలోభాగంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే, కులాలు, మతాలు, వర్గాల మధ్య చిచ్చుపెట్టడం ఎలా అవుతుంది? సీఐడీ పెట్టే సెక్షన్లు, పనిగట్టుకుని మోపే కేసులు కోర్టుల్లో ఎందుకు నిలబడటం లేదో సీఐడీ అధికారులు చెప్పాలి. ఎవరి కళ్లల్లోనో ఆనందం కోసం సీఐడీ పనిచేస్తోంది తప్ప, నిజంగా సమాజం కోసం కాదు. అర్ధరాత్రో, తెల్లవారుజామునో అరెస్ట్ చేయమని, రాత్రిపూట జడ్జి ఎదుట ప్రవేశపెట్టమని ఏ చట్టం సీఐడీకి చెప్పింది? ఏ నిబంధనల ప్రకారం మాజీ ఐఏఎస్ అధికారిని, సీఐడీ విభాగాధిపతి విచారించారు? అరెస్ట్ చేయడానికి వెళ్లేటప్పుడు సీఐడీ అధికారులు యూనిఫామ్, నేమ్ బ్యాడ్జ్ లేకుండా ఎందుకు వెళుతున్నారు? అలా వెళ్లడం నిబంధనలు పాటించడమా? నోటీసులివ్వడానికి వెళ్లి, ఇళ్లలో ఉండే పని మనుషులు, చిన్నపిల్లలపై ప్రతాపం చూపడం ఎలాంటి నిబంధనో సీఐడీ చెప్పాలి. అదుపులోకి తీసుకున్నవారిని కొట్టమని ఏ చట్టం సీఐడీకి చెప్పింది? ముద్దాయికి, నేరస్తుడికి తేడా తెలియకుండా సీఐడీ వ్యవహరిస్తోంది. నేరం రుజువై, ముద్దాయిలకు శిక్ష పడితేనే వారు నేరస్తులు అవుతారు. తప్పుడు వ్యక్తుల్ని, తప్పుడు స్థానంలో కూర్చోబెట్టి, వైసీపీ ప్రభుత్వం చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహిస్తోందని, అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటుందని శ్రావణ్‌కుమార్ హెచ్చరించారు.

## నలంద కిశోర్ మొదలు దారపనేని నరేంద్ర వరకు సీఐడీ వ్యవహరించిన తీరు చట్టబద్ధమా?

కొవిడ్ సమయంలో నలంద కిశోర్‌ని విచారించిన తీరు, సీఐడీ విభాగానికి మాయని మచ్చ కాదా? వైసీపీ ఎంపీ రఘురామకృష్ణంరాజు, టీవీ5 ఛానెల్ యజమాని బీ.ఆర్.నాయుడు, సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబుల విషయంలో సీఐడీ మితి మీరి వ్యవహరించలేదా? అక్రమంగా బంగారం తరలిస్తూ, విమానాశ్రయంలో ఓ మహిళ పట్టుబడిన విషయం వాస్తవం కాదా? అదే అంశంపై అంకబాబుని విచారించిన వారు, మరలా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రను ఎందుకు అరెస్ట్ చేశారు? అతన్ని వేధించి,చిత్ర హింసలకు గురిచేసి,ఎవరి పేరు చెప్పించాలని ప్రయత్నించారు? సీఐడీ టార్చర్ తట్టుకోలేకనే నలంద కిశోర్ చనిపోయారు. సీఐడీ వారు తనను కొట్టారని స్వయంగా రఘురామ కృష్ణంరాజే న్యాయమూర్తికి చెప్పుకోలేదా? రఘురామ కృష్ణంరాజుని తీవ్రంగా కొట్టి, మరలా కొట్టలేదని సీఐడీ బుకాయించలేదా?గుంటూరు జనరల్ ఆస్పత్రిలో తప్పుడు నివేదిక ఇప్పించి,వారితప్పుని కప్పిపుచ్చుకోవాలని అధికారులు చూడలేదా? రఘురామరాజుని పరీక్షల కోసం మిలటరీ ఆస్పత్రికి పంపించాక అసలు వాస్తవం బయటకు వచ్చింది. గార్లపాటి వెంకటేష్, వెంగళరావులపై పాల్పడిన వేధింపుల సంగతేమిటి? రాజధానిలో అసైన్డ్ భూములు కొన్నవారి పేర్లు చెప్పాలంటూ, ఆ ప్రాంత రైతులను బెదిరించడం ఎలాంటి విచారణ? దళిత జేఏసీ నేతల్ని విచారణ పేరుతో భయపెట్టి,కొందరి పేర్లు చెప్పమని సీఐడీ కోరలేదా?టీడీపీ నేతలు అచ్చెన్నాయుడు, అశోక్ బాబు, పట్టాభి లాంటివారిని సీఐడీ వేధించి, హింసించలేదా? రంగనాయకమ్మను మానసికంగా కొన్ని గంటలపాటు హింసించి కోర్టుతో చీవాట్లు తినలేదా?

# చంద్రిక కుటుంబానికి న్యాయం చేయాలి

## శ్రీకాళహస్తి ఆర్టీసీ కూడలి వద్ద ధర్నా


చంద్రిక



శ్రీకాళహస్తి, అక్టోబరు 25 (చైతన్యరథం): చంద్రిక కుటుంబానికి న్యాయం జరిగేవరకు పోరాడతామని తెలుగుదేశంపార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు చక్రాల ఉష చెప్పారు. చంద్రిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కూడలి వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు.

ఆ కుటుంబానికి న్యాయంచేయాలని నినాదాలు చేశారు. శ్రీకాళహస్తిలో మరో ఆడబిడ్డ చంద్రికను వైసీపీ వాలంటీర్ చంద్ర శేఖర్ ప్రేమపేరుతో మోసం చేసి, బలి తీసుకున్నాడని ఉష మండిపడ్డారు. ప్రేమ పేరుతో 9 నెలల క్రితం తీసుకువెళ్లాడని, నాలుగు రోజుల క్రితం ఆ బిడ్డ తెలుగుగంగా కాలువలో శవంగా తేలిందని చెప్పారు. అంతకు ముందు చక్రాల ఉషతోపాటు మాజీ వైస్ చైర్మన్ మిన్నల్ రవి, కన్నవరం హరిబాబు ఏరియా హాస్పిటల్‌కు వెళ్లి చంద్రిక కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతా మని భరోసా కల్పించారు.

# ఎన్టీటీపీఎస్ బూడిద కోసం మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే వసంత వర్గాల మధ్య పోటీ




- పల్లెకారుల ఇళ్లు ఖాళీ చేయిస్తే తాడేపల్లి ప్యాలెస్‌కు పాదయాత్ర
- పాదయాత్రలో మహిళలపై దాడి దుర్మార్గం
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 25(చైతన్య రథం): ఎన్టీటీపీఎస్ బూడిద కోసం మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే వసంత వర్గాలు పోటీ పడటం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. పార్టీ ఇబ్రహీంపట్నం కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

నేషనల్ హైవే పేరుతో ఎమ్మెల్యే బావమ్మర్ది ఒక వైపు దోపిడి శ్రీకారం చుడితే, జగనన్న కాలనీ లకు మెరక తోలేందుకు అంటూ మంత్రి అనుచరులు దోపిడికి పాల్పడుతున్నారని మండి పడ్డారు. బూడిద అక్రమార్జనను ప్రశ్నించిన కోయ వెంకట్రావుపై ఎస్సీ, ఎస్టీ అక్రమ కేసులు పెట్టారన్నారు. కొండపల్లి రిజర్వ్ ఫారెస్టులో గ్రావెల్ దోపిడీపై ప్రశ్నించినందుకు తనపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి జైలుకు పంపిన పోలీస్ అధికారిని ఇబ్రహీంపట్నం తీసుకు వచ్చి అక్రమ కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. జగనన్న కాలనీలకు తిరువూరులో అనుమతులు ఇవ్వలేదని ఎండీవో చెవితే సాయింత్రానికి పాలకుల వత్తిడితో అధికారులు మాటలు మార్చే పరిస్థితి వచ్చిం దన్నారు. ఎన్టీటీపీఎస్ కాంట్రాక్టర్‌పై ఎమ్మెల్యే అనుచరుడు దాడిచేస్తే గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశా రని కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్టర్లను కూడ బెదిరించే స్థాయికి వచ్చారని, దీనిపై ఎన్టీటీ పీఎస్ సీఈ అశోక్ కుమార రెడ్డి స్పందించాలన్నారు.

ఇసుక దోపిడి కోసం ఫెర్రీలో పల్లెకారుల ఇళ్లను తొలగించేందుకు ఎమ్మెల్యే తహసీల్దార్, వీఆర్వోలను పంపించారన్నారు. పల్లెకారులు ఇళ్ల జోలికి వస్తే వారితో తాడేపల్లి ప్యాలెస్‌కు పాదయాత్ర చేస్తామని హెచ్చరించారు. అమరావతి రాజధాని రైతులు వెంకటేశ్వర స్వామి రథంతో పాదయాత్ర చేస్తుంటే మహిళలను అని చూడకుండా దాడి చేయటం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని కోసం అర ఎకరం భూమి ఇచ్చిన ప్రభావతి గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు. 40 నెలల కాలంలో ఎమ్మెల్యే చేసిన ప్రతి తప్పుకు సమాధానం చెప్పాలని, లేకపోతే ప్రజల ఆగ్రహాలను చూడాల్సివస్తుంది దేవినేని ఉమ హెచ్చరించారు.

# ప్రభుత్వ కళాశాలకు కంప్యూటర్ల బహుకరణ



నూజివీడు, అక్టోబరు 25(చైతన్యరథం): నూజివీడు నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు పర్వతనేని గంగాధర్ మరోసారి తాను ప్రజా సేవలో ముందుంటానని నిరూపించారు. మంగళవారం నాడు నూజివీడులోని మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తన వంతు సాయం అందించారు. కాలేజీ ల్యాబ్ కోసం 10 కంప్యూటర్లు, 20 చైర్లు అందజేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ల్యాబ్ దాత, టీడీపీ యువ నేత పర్వతనేని గంగాధర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యజీవితంలో కంప్యూటర్ వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్ కంప్యూటర్ పరిజ్ఞానంతో ముడిపడి ఉందన్నారు. భవిష్యత్తులో ప్రవేశ పరీక్షలతో పాటు, ఉద్యోగార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అవుతోందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ విజ్ఞప్తి మేరకు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకి ముందుకొచ్చానని తెలిపారు. నూజివీడు ప్రభుత్వ కళాశాలకు తనవంతు సాయం అందించినందుకు సంతోషంగా ఉందని పర్వతనేని గంగాధర్ అన్నారు. కాలేజ్ ప్రిన్సిపల్ హఫీజ్ షేక్ అష్ఫాద్ మాట్లాడుతూ ఏళ్ళ తరబడి కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ కోసం వేచి చూస్తున్నామని, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. పర్వతనేని గంగాధర్ లాంటి మంచి మనసున్న వాళ్లు ఇలా ముందుకు వచ్చి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం తమకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఫ్లోర్ లీడర్ దుర్గాప్రసాద్, మాజీ ఫ్లోర్ లీడర్ పి.జగన్, 26వ వార్డు కౌన్సిలర్ ఎం. ప్రియదర్శిని, 6వ వార్డు కౌన్సిలర్ వై. ప్రసాద్, నూజివీడు టౌన్ టిడిపి ప్రెసిడెంట్ ఎం. జగదీష్, మాజీ కౌన్సిలర్ అన్నె నాని, పోతురెడ్డిపాలెం మాజీ సర్పంచ్ అక్కినేని చందు పాల్గొన్నారు.



## కల్వర్టును నిర్మించి

# కష్టాలు తీర్చండి

జగ్గయ్యపేట, అక్టోబరు 25(చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన వత్సవాయి గ్రామ శివారులో వత్సవాయి, బోనకల్లు మధ్య ఆర్ అండ్ బి రహదారి మధ్య కల్వర్టును తెలుగుదేశంపార్టీ నేతలతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి మాజీ శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ కల్వర్టు కారణంగా రాకపోకలు ఆగిపోయి నెలలు గడుస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదు. ఈ రహదారి మూసి వేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు రెండు రాష్ట్రాలకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన రహదారి. ఈ రహదారి లేకపోవడం వలన ట్రాన్స్‌పోర్ట్ రంగం గానీ, రవాణా రంగం గానీ తీవ్ర ఇబ్బంది పడుతుందన్నారు. ప్రజలు, రవాణా రంగం ఇబ్బందులు తొలగాలంటే ప్రభుత్వం కల్వర్టును యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్‌చేశారు. అధికారులు వెంటనే స్పందించి రాకపోకలు పునరుద్ధరించడానికి వెంటనే కల్వర్టు నిర్మాణం చేసి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలోనే కాకుండా అన్ని చోట్ల రోడ్ల పరిస్థితి అస్తవ్యస్థంగా మారిందన్నారు. ఈ వర్షాకాలంలో రోడ్ నిర్మాణ పనులు మొదలు పెట్టకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని చెప్పారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి సామాన్యులు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకో పనులు మొదలు పెట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కట్టా వెంకట నరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గట్టిడి దుర్గాప్రసాద్, కానూరి కిషోర్, గింజుపల్లి రమేష్, పెద్ది రామారావు, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, కసుకుర్తి శ్రీనివాసరావు, ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు, చావా నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు, పెంటేల శ్రీనివాసరావు, మన్నేపల్లి నరసింహారావు, గడ్డిపర్తి రాంబాబు, మేడి సుందర్రావు తదితరులు పాల్గొన్నారు

# జాతీయం

NATIONAL NEWS

## 2024 నాటికి అయోధ్యలో
# రామమందిరం నిర్మాణం పూర్తి



అయోధ్య, అక్టోబరు 25: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిరం నిర్మాణం 2024 నాటికి పూర్తి అవుతుందని శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ మంగళవారం తెలిపింది. 2024 సంక్రాంతి రోజు రామలల్లా విగ్రహ ప్రతిష్ఠాపన జరపాలని భావిస్తున్నట్లు ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారు. ఆ తరువాత ప్రజా సందర్శనకు అనుమతి స్తామని తెలిపారు. ఆలయ నిర్మాణ పనులు 50 శాతం పూర్తయినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణ ప్రక్రియ సంతృప్తికరంగా జరుగు తోందన్నారు. వచ్చే ఏడాది డిసెంబరు నాటికి ఆలయం గ్రౌండ్ ఫ్లోర్ సిద్ధమవుతుందని చెప్పారు. రామ మందిరంలో మొత్తం 392 స్తంభాలు ఉంటాయి. గర్భగుడిలో 160 స్తంభాలు, మొదటి అంతస్తులో 132 స్తంభాలు ఉంటాయి. రామమందిరం మొత్తానికి 12 తలుపులు ఉంటాయి. ఆలయ ప్రాంగణంలో పంచ దేవాలయాలు నిర్మిస్తారు.



## రిషిని చూసి గర్విస్తున్నాం
### ఇన్ఫోసిస్ నారాయణమూర్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 25: భారత సంతతికి చెందిన రిషి సూనాక్ బ్రిటన్ ప్రధానిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు పిల్లనిచ్చిన మామ, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణ మూర్తి అభినందనలు తెలిపారు. రిషి సునాక్‌ను చూసి తాము గర్విస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. యూకే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన అత్యున్నత నిర్ణయాలు తీసుకుంటారని బలంగా నమ్ముతున్నామన్నారు.

### అరుణాచల్ ప్రదేశ్‌లో భారీ అగ్ని ప్రమాదం
## 700 దుకాణాలు దగ్ధం



ఇటానగర్, అక్టోబరు 25: అరుణాచల్‌ప్రదేశ్ రాజధాని ఇటానగర్‌లోని నహర్‌లాగున్ ప్రాంతంలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం సంభవించి 700 దుకాణాలు కాలిపోయాయి. వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతాల్లో ఈ ప్రమాదం జరగడంతో పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం జరిగింది. ముందుగా రెండు దుకాణాల్లో మొదలైన మంటలు క్రమంగా చుట్టుపక్కల దుకాణాలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో రాకపోవడంతో ఎక్కువ దుకాణాలు కాలిబూడిదై భారీగా నష్టం సంభవించింది. తొలుత రెండు గంటలపాటు మంటలు రెండు దుకాణాలకే పరిమితమయ్యాయని, అగ్నిమాపకశాఖవారి వైఫల్యం వల్ల ఆ తర్వాత మంటలు చుట్టుపక్కల అన్ని దుకాణాలకు విస్తరించినట్లు స్థానికులు చెప్పారు. ఈఘటనలో భారీగా ఆస్తినష్టం జరిగినా, ప్రాణ నష్టం సంభవించలేదని తెలిసింది.

# కొరడా దెబ్బలు తిన్న ఛత్తీస్‌గఢ్ సీఎం



రాయపూర్, అక్టోబరు 25: దుర్గ్ జిల్లా జజంగిరి గ్రామంలో మంగళవారం జరిగిన గోవర్ధన్ పూజలో పాల్గొన్న ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ అక్కడి గిరిజన సంప్రదాయం ప్రకారం కొరడాతో కొట్టించుకున్నారు. దీపావళి మరుసటి రోజు గౌరి-గౌర పూజ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. చెడును తరిమి కొట్టేందుకు కొరడా దెబ్బలు కొట్టడం ఈ పండుగ సంప్రదాయం. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, విఘ్నాలు తొలగడం కోసం భూపేష్ ఈ పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన చేయి చాపి మణికట్టుపై కొరడా దెబ్బలు కొట్టాలని కోరారు. భక్తుల మధ్యలో నిలబడి సీఎం కొరడా దెబ్బలు తిన్నారు. సంప్రదాయానుసారం కొరడా దెబ్బలు కొట్టిన వ్యక్తి ఆ తర్వాత సీఎంకు అభివాదం చేశారు.

ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఈ గిరిజన సంప్రదాయాన్ని 'సోట' అని పిలుస్తారు.

గౌరి-గౌర పూజ సమయంలో ఇలా కొట్టించుకుంటే దురదృష్టం కనుమ రుగవుతుందని వారు నమ్ముతారు. ఇది చాలా మంచి సంప్రదాయమని కొరడా దెబ్బలు తిన్న అనంతరం భూపేష్ బఘెల్ మీడియాతో మాట్లాడు తూ అన్నారు. కొరడా దెబ్బలు కొట్టే పనిని దుర్గ్‌కు చెందిన సీనియర్ సిటిజన్ భరోసా ఠాకూర్ చానా ఏళ్లు నిర్వహించారు. ఆ సంప్రదాయాన్ని ఇప్పుడు ఆయన కుమారు బీరేంద్ర కుమార్ కొనసాగిస్తున్నారు. పూజ అనంతరం ఇక్కడి వారు మంసాహారాన్ని కూడా భుజిస్తారు. సీఎం భూపేష్ బగేల్ ఏటా ఇక్కడికి వచ్చి పూజలు నిర్వహించి కొరడా దెబ్బలు తింటారు. సీఎం కొరడాతో కొట్టించుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.




## బంగ్లాదేశ్‌లో ముగ్గురిని బలితీసుకున్న 'సిత్రాంగ్'

- 2.19 లక్షల మందిని ఖాళీ చేయించిన అధికారులు
- బంగ్లాదేశ్‌లోని తూర్పు ప్రాంతాల్లో తుపాను ప్రభావం
- 6,925 పునరావస కేంద్రాల ఏర్పాటు
- కాక్స్ బజార్‌లోని షెల్టర్లలో 10 లక్షల మంది నిర్వాసితులు

ఢాకా: 'సిత్రాంగ్' తుపాను బంగ్లాదేశ్‌లో ప్రభావం చూపుతోంది. భోలా, నారియల్ జిల్లాల్లో విరుచుకు పడుతోంది. భోలా జిల్లాలోని దౌలత్‌ఖాన్, నారియల్ జిల్లాలోని చర్ఫాషాన్‌లలో చెట్లు కూలి ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. అలాగే, తుపాను కారణంగా పలువురు గాయపడినట్టు అధికారులు తెలిపారు. నైరుతి బంగ్లాదేశ్‌లోని తీర ప్రాంతాలను తుపాను తాకే అవకాశం ఉండడంతో 2.19 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అలాగే, 6,925 తుపాను కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. తుపాను ప్రభావానికి గురైన చివరి వ్యక్తి కూడా ఆశ్రయం పొందేలా ఏర్పాటు చేశామన్నారు. సోమవారం సాయంత్రం 5 గంటల సమయానికి తీర ప్రాంతంలోని 15జిల్లాల నుంచి 2,19,990 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు చెప్పారు. తుపాను తీరం దాటినప్పుడు అలలు ఎగసిపడతాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. కాక్స్ బజార్‌లోని షెల్టర్లలో 10లక్షల మందికి పైగా రోహింగ్యాలు ఉన్నారని పేర్కొన్న అధికారులు, వారికి అత్యవసరాలైన ఆహారం, మందులు, నీళ్లు, టార్పాలిన్లు అందిస్తున్నారని పేర్కొన్నారు.

# రికార్డు సృష్టించిన రిషీ సునాక్

**200 సంవత్సరాల తర్వాత భారత సంతతి ప్రధాని ◆ 7దేశాల్లో కీలకపదవుల్లో భారతీయులు**

న్యూఢిల్లీ: బ్రిటన్ రాజకీయాల్లో భారత సంతతి వ్యక్తి రిషి సునాక్ చరిత్ర సృష్టించారు. లిజ్ ట్రస్ రాజీనామాతో నెలకొన్న రాజకీయ సంక్షోభం నేపథ్యంలో బ్రిటన్ ప్రధానిగా ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. తాజా పరిణామంతో భారత మూలాలున్న వ్యక్తులు అధికారం చేపట్టే ఏడో దేశంగా బ్రిటన్ నిలవనుంది. ఇప్పటికే ఆరు దేశాల్లో అధ్యక్ష, ప్రధాని, ఉపాధ్యక్ష బాధ్యతల్లో భారత సంతతి వ్యక్తులు కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఏయే దేశాల్లో భారత మూలాలున్న వ్యక్తులు కీలక పదవులు చేపట్టారో చూస్తే..

**రిషి సునాక్,బ్రిటన్ నూతన ప్రధాని**

భారత సంతతికి చెందిన రిషి సునాక్ బ్రిటన్ నూతన అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టనున్నారు. ఇంగ్లాండ్‌లోని సౌథాంప్టన్ నగరంలో జన్మించిన రిషి పూర్వీకుల మూలాలు భారత్ లోని పంజాబ్‌లో ఉన్నాయి. వారు టాంజానియా, కెన్యా నుంచి బ్రిటన్‌కు వలస వచ్చారు.

**ఆంటోనియో కోస్టా, పోర్చుగల్ ప్రధానమంత్రి**

గోవా మూలాలున్న ఆంటోనియో కోస్టా పోర్చుగల్ ప్రధానిగా కొనసాగుతున్నారు. ఆంటోనియో కోస్టా తండ్రి ఆర్నాల్డో డా కోస్టా.. గోవాకు చెందినవారు.

**మహమ్మద్ ఇర్ఫాన్, గయానా అధ్యక్షుడు**

ఇండో-గయానా ముస్లిం కుటుంబంలో జన్మించిన మహమ్మద్ ఇర్ఫాన్.. 2020లో గయానా అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.

**ప్రవింద్ జగ్నాథ్, మారిషస్ ప్రధానమంత్రి**

మారిషస్ ప్రధానిగా 2017లో బాధ్యతలు చేపట్టిన ప్రవింద్ జుగ్నాథ్ భారత మూలాలున్న హిందూ కుటుంబానికి చెందిన వ్యక్తి.

**పృథ్వీరాజ్‌సింగ్ రూపున్, మారిషస్ అధ్యక్షుడు**

మారిషస్ అధ్యక్షుడు పృథ్వీరాజ్‌సింగ్ రూపున్ కుటుంబం కూడా భారత ఆర్యసమాజ్ హిందూ కుటుంబానికి చెందినదే. పలుమార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన ఆయన.. 2019లో మారిషస్ అధ్యక్షుడు అయ్యారు.



**చంద్రికా ప్రసాద్ సంతోఖి (చాన్ సంతోఖి), సురినామ్ అధ్యక్షుడు**

దక్షిణ అమెరికాలోని సురినామ్ దేశాధ్యక్షుడిగా చంద్రికా ప్రసాద్ సంతోఖి కొనసాగుతున్నారు. 1959 లో జన్మించిన ఆయన కుటుంబం కూడా భారత మూలాలున్నదే.

**కమలా హ్యారిస్, అమెరికా ఉపాధ్యక్షురాలు**

భారత సంతతికి చెందిన కమలా హ్యారిస్ అమెరికా ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఆమె పూర్వీకులు తమిళనాడులోని తిరువారూర్ జిల్లా తులసేంద్రిపురానికి చెందినవారు. కమలా హ్యారిస్ తల్లి శ్యామలా గోపాలన్ తమిళనాడుకు చెందిన వారు.

ఇలా భారత మూలాలున్న వ్యక్తులు విదేశీ గడ్డపై రాజకీయాల్లో కీలక పదవులు చేపడుతూ తమ సత్తా చాటుతున్నారు. కేవలం ఈ ఆరు దేశాలే కాకుండా ట్రినిడాడ్ & టొబాగో, పోర్చుగల్, మలేసియా, ఫిజీ, ఐర్లాండ్ వంటి దేశాల్లో భారత సంతతి వ్యక్తులు కీలక పదవుల్లో కొనసాగుతున్నారు.

# సునాక్ ఎన్నికపై ప్రవాస 'దేశం' హర్షాతిరేకాలు

## సుట్టాన్‌లో నేతల సంబరాలు

లండన్: ఇప్పుడు ఇంగ్లాండ్, ఇండియాతోపాటు ప్రపంచం మొత్తం మారుమోగుతున్న పేరు రిషీ సునాక్. రెడీ ఫర్ రిషి అనే కాంపెయిన్ స్టార్ట్ చేసినపుడు బ్రిటన్‌లోని తెలుగు ప్రజలు ముందుకు వచ్చి ఆయనకు మద్దతు పలికారు. ముఖ్యంగా సుట్టాన్, చెమ్స్ ఫోర్డ్‌లో మన తెలుగువాడు నవీన్ స్మార్ట్ జలగడుగు (కాంపెయిన్ కెప్టెన్ వాలంటీర్) ఆధ్వర్యంలో సోషల్ మీడియా కాంపెయిన్, ఫోన్ కాంపెయిన్ తోపాటు వివిధ ప్రసారమాధ్యమాల్లో తమవంతు కృషి చేశారు. అలానే రిషి పాలసీలు, సిద్ధాంతాలను పార్టీ మెంబర్లకు వివిధమార్గాలు ద్వారా చేరవేశారు. సుట్టాన్‌లో పార్క్ ఈవెంట్ ఆర్గనైజ్ చేసి పార్టీ సభ్యులు, లోకల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజలతో కలిసి రిషికి సంఘీభావం తెలిపారు. ఈ ఈవెంట్‌కి కన్సర్వేటివ్ పార్టీ మద్దతుదారులు ముకేశ్‌రావు, చంద్ర ఆలపాటి, అనిల్ మాగులూరి, రామ్ కాట్రపాటి తదితరులు అండగా నిలచారు. రిషి నాయకత్వం ఎందుకుఅవసరమనేది ప్రజలకి చేరవేయటంలో వీరంతా చురుకుగా పని చేసారు. రుషికి అనుకూలంగా సమావేశాలు నిర్వహించి మద్దతు కూడగట్టడంలో తమవంతు సహకారం అందించారు.






'కోడి కత్తి' ఫేక్ కథకి
జగన్ రెడ్డి కోడి కత్తి కమల్‌హాసన్
నటనకు నాలుగేళ్లు పూర్తి
ఈ డ్రామాలు
ఈ సారి కుదరవ్
జగన్ రెడ్డి

# అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



● గొట్టిపాటి జనార్థన్‌బాబు

గురజాల (చైతన్యరథం) అక్టోబర్ 25: అధిక వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్థన్‌బాబు డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏపీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక రాకాలైన పంటలు దెబ్బతిన్నాయని, పల్నాడు జిల్లా చిలకలూరిపేట, గురజాల నియోజకవర్గాలలో దెబ్బతిన్న పొలాలను పరిశీలించినడానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముందు అన్నదాతలు తమ గోడు వెల్లబోసుకున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలన్నారు. ముఖ్యంగా గత 20 రోజుల క్రితం కురిసిన వర్షాలతో పల్నాడు జిల్లాలోని మిర్చి, పత్తి రైతులు అతలాకుతలమైయ్యారని, నీటి ఆధారంగా బ్రతికే వరి పంట కూడా చాలా చోట్ల దెబ్బతిందని, ఇప్పటి వరకు ఎకరాకు కౌలు కాకుండా దాదాపు 20 వేల వరకు పెట్టుబడి అయ్యిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఇంత వరకు రైతులను ఆదుకోకపోవడం దుర్మార్గమని, స్థానికంగా ఉన్న మంత్రి రజినీ రైతుల గోడును పట్టించుకోవడం లేదన్నారు. రైతుల వద్ద నుంచి ప్రభుత్వం ఆర్.బి.కె.ల ద్వారా 1100లకు ధాన్యం బస్తాను కొని, ఇప్పుడు దళారుల 2400 లకు అమ్ముతున్నారని, రైతులు ఎంత నష్ట పోయారో ప్రభుత్వం ఆలోచించాలన్నారు. నానాటికి అప్పుల్లో కూరుకుపోతున్న రైతన్నను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు.

# జెన్కో థర్మల్ కేంద్రాన్ని ప్రైవేట్‌పరం చేయడంలో అంతర్యమేమిటి?

● చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ధ్వజం



నెల్లూరు (చైతన్యరథం) అక్టోబర్ 25: దామోదర సంజీవయ్య థర్మల్ కేంద్రం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏపీ జన్కో జేఏసి, మరియు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యములో నెల్లూరులోని సీపీఐ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష పార్టీల పత్రికా విలేఖరుల సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత 40 సంవత్సరాల క్రితం ఏర్పాటైన వి.టి.పి.ఎస్, ఆర్.టి.పి.ఎస్ నిర్వహణ ఖర్చు అధికంగా ఉండే థర్మల్ పవర్ స్టేషన్‌లను ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తూ, దేశంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించబడి, నిర్వహణ ఖర్చు తక్కువగా ఉన్న కృష్ణపట్నం దామోదర సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌ను మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని చేజర్ల ప్రశ్నించారు. వి.టి.పి.ఎస్, ఆర్.టి.పి.ఎస్‌లకు అవసరమైన బొగ్గును దూర ప్రాంతాల నుంచి రవాణా చేయాల్సి ఉంటుందని, అదే కృష్ణపట్నం థర్మల్ పవర్‌స్టేషన్‌కు పక్కనే పోర్టు నుండి బెల్ట్ ద్వారా బొగ్గు సరఫరా అవుతుందని, కాబట్టి నిర్వహణ ఖర్చు తక్కువగా ఉంటుందన్నారు. అయినా ఈ విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తు ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటు వ్యక్తులు అప్పగించాలని చూడటం దారుణమన్నారు. కేవలం ప్రైవేటు వ్యక్తులు ఇచ్చే ముడుపుల కోసం ఇటువంటి నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. దామోదర సంజీవయ్య థర్మల్ పవర్ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత 280 రోజులుగా అక్కడ కార్మికులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు. ఈనెల 27వ తేదీ ఈ థర్మల్ కేంద్రంలో మూడవ యూనిట్ ను జాతికి అంకితం చేయడానికి వస్తున్న ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చే లోపు ఈ థర్మల్ కేంద్రంను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను విరమించుకొంటున్నట్లు ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అఖిలపక్ష పార్టీలు చేపట్టనున్న ఆందోళనలకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి భోమ్మి సురేంద్ర, సి.పి.ఎం పార్టీ నాయకులు ఎం మోహనరావు,కే అజయ్ కుమార్, సి.పి.ఐ నాయకులు దామా వెంకయ్య,వి రామ రాజు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కే రాంబాబు, ఏఐఏప్టియు నాయకులు పి యానాదయ్య మరియు జే ఏ సి నాయకులు పాల్గొని మాట్లాడారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 25: పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రేణులు పెద్దఎత్తున చేపట్టి విజయంవతం చేయాలని పార్టీ శ్రేణులను కాట్రేనికోన మండలం టీడీపీ నాయకులు వెంట్రు సుధీర్ కోరారు. మంగళవారం గెద్దనపల్లి పంచాయతీ పరిధిలో గండిగాని చెరువు గ్రామంలో స్థానిక సర్పంచ్ దంతులూరి సీతారామకృష్ణంరాజు ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కముజు లక్ష్మీరమణారావు, స్థానిక మాజీ సర్పంచ్ గిడ్డి వెంకటరమణ నాగరాజు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కాశి నరేష్ బాబు, చెల్లి నడవపల్లి, కోరుమిల్లి రాంబాబు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు బొరగం పరామర్శ



పోలవరం (చైతన్యరథం) అక్టోబర్ 25: కొయ్యలగుడెం మండలం మంగపతిదేవిపేట గ్రామానికి చెందిన కుండా సత్యనారయణ నివాస గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు బాధితుల్ని పరామర్శించి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం మరియు 25 కేజీల బియ్యం అందించారు. పార్టీ తరుపున అండగా ఉంటామని అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. బాధితులను పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు రత్నాజీ, పరుబోయిన వీరాస్వామి, నున్నా సురేష్ గుప్తా, చిలకలపూడి వెంకటకృష్ణ, ఎన్ అప్పారావు, వేల్పుల చిన్న బుల్లి రామన్న, గుదే గంగరాజు, పెరుబోయిన రాము తదితరులు ఉన్నారు.

# జగ్గయ్యపేటలో నిర్విరామంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్

● 97వ రోజు పేదలకు భోజనం అందించిన శ్రీరామ్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం) అక్టోబర్ 25: పేదలకు పట్టెడు అన్నం పెట్టడమే మా లక్ష్యమని, వైసీపీకి పేదల కడుపు కొట్టడమే ధ్యేయమని నియోజకవర్గ టీడీపీ నేత శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. జగ్గయ్యపేటలో గత 97 రోజులుగా అన్నక్యాంటీన్ ద్వారా పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. పేదలకు స్వయంగా రాజగోపాల్ తాతయ్య భోజనం వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో టీడీపీ మేక వెంకటేశ్వర్లు, పద్మనాభుని కుటుంబరావు, మైనేని రాధ క్రిష్ణా , గెల్లా సుబ్బారావు, అట్లూరి వెంకటేశ్వరరావు, షేక్ షరీఫ్, మరెపల్లి శౌరి, గెల్లా వైకుంఠేశ్వరరావు, షేక్ అక్బర్, చెరుకూరి నాగరాజు, షేక్ ఇంతియాజ్, కుంచపర్తి నాగేశ్వరరావు, ఎస్.ఎల్.టీ చిట్టి, కంచేటి గోపీ, నరేష్ నర్రి, పల్లెబొయిన నాగరాజు, కవలకంటి పూర్ణ, సర్వేపల్లి శ్రీను, గంజి కొండ, వేట వెంకయ్య , ఎస్ఎల్‌టీ స్టాఫ్ నారెడ్ల జయ్ రెడ్డి, మహంకాళి సుధాకర్, నాగుల్ మీరా, శేఖర్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా రక్షితనీరు దొరకని పరిస్థితి : దేవినేని ఉమా

## • జక్కంపూడి కాలనీ వాసులతో ఆత్మీయ సమావేశం



మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 25: జక్కంపూడి కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా రక్షితనీరు దొరకని పరిస్థితి ఉందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం 11వ రోజు జక్కంపూడి కాలనీల్లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను దేవినేని ఉమా దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో మంచి నీరు కలుషితమై ప్రజలు అనేక రోగాల భారీనపడుతున్నారని అన్నారు. కలుషిత నీటితో పిల్లలు, పెద్దలు దద్దుర్లుతో పాటు చర్మవ్యాధులకు గురువుతున్నారని, అపరిశుభ్రంతో కాలనీల్లో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తుండగా... మహిళలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న బ్లేడ్ బ్యాచ్‌లపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కాలనీలో అనేక మంది సమస్యల పట్ల ఇబ్బందులు పడుతున్నా పాలకుల్లో ఎటువంటి చలనం రాకపోవడం దారుణమన్నారు. గంజాయి బ్యాచ్ విన్యాసాలు చేస్తున్నా, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు ఏమాత్రం పట్టకపోగా, లేబర్ కాలనీ అంటూ దూషించడం బాధాకరమన్నారు. అర్ధరాత్రి దాటితే గంజాయి, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలకు అడ్డూ అదుపూ ఉండటంలేదని, ఇంత జరుగుతున్నా, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి 2 గంటల వరకు బ్లేడ్ గంజాయి బ్యాచ్ ఇక్కడ తిరుగుతుంటే పోలిసులు ఏం చేస్తున్నారు? పోలిసు కమీషనర్ రారా ఇక్కడికి? అని ప్రశ్నించారు. అధికార పార్టీ నేతల కక్కుర్తి, ఒత్తిళ్ళతో ఏడు షాపులు పట్టే జింఖానా గ్రౌండ్లో 19 బాణసంచా విక్రయ షాపులకు అనుమతులు ఇచ్చారని, ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి : గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 25: ఏదైనా అనుకోని సంఘటనలు జరిగి పేద ప్రజలు నష్టపోతే వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి అగ్ని ప్రమాద బాధితులను తక్షణం ఆదుకోవాలని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ డిమాండ్ చేశారు. ఆదివారం అర్ధరాత్రి 19వ డివిజన్ పకీరుగూడెంలో అగ్ని ప్రమాదానికి గురై సర్వస్వం కోల్పోయిన 17 కుటుంబాలను జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మంగళవారం పరామర్శించారు. అగ్ని ప్రమాద బాధితులకు స్థానిక శాసనసభ్యులు గద్దె రామమోహన్ అందజేసిన రూ.1,70,000 నగదును, రూ.30,000 విలువ చేసే వంట సామగ్రిని గద్దె అనురాధ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో అగ్ని ప్రమాదాలు జరిగితే బాధితులకు రూ.25 వేలు నుంచి రెండు లక్ష రూపాయలు వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించి నారా చంద్రబాబు నాయుడు ఆదుకున్నారన్నారు. పేదలను ఆదుకోవాడానికే ముఖ్యమంత్రి సహాయనిధి ఉంటుందని, కాని ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరికీ ఈ విధంగా నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం అందించిన దాఖలాలు లేవన్నారు. పకీరుగూడెంలో నివసించేవారంతా పేదవారని, అగ్ని ప్రమాదంలో నష్టపోయి, సర్వస్వం కోల్పోయారని, కావున ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసి బాధితులకు ఆర్థిక సహాయం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. జగన్ ప్రభుత్వంలో 8 సార్లు వరదలు వచ్చి కృష్ణలంక వాసులు నష్టపోతే ఒక్కరూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వని ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమములో డివిజన్ పార్టీ అధ్యక్షులు భాగం సాయిప్రసాద్, ఎస్.ఫిరోజ్, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, ఉషారాణి, చెన్నుపాటి గాంధీ, పేరేపి ఈశ్వర్,కంచర్ల శ్రీనివాస్, పిడతల కోటేశ్వరరావు, జలీల్, జహీర్, కలాం, శాంతకుమారి, నామాల జ్యోతి, చిట్టా నిర్మల, దున్న యేసు రత్నం, మొహమ్మద్ ఇంతియాజ్, పరిసిపోగుహా విజయ్,కొల్లికొండ నాని, సాయమ్మ తదితరులు ఉన్నారు.

# మండపేట-తాపేశ్వరం రహదారి నిర్మాణ పనులు చేపట్టాలి

## • శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు



మండపేట (చైతన్యరథం) అక్టోబర్ 25: మండపేట– ద్వారపూడి రహదారి నిర్మాణం కోసం తాను జిల్లా కలెక్టర్‌కి లేఖ రాస్తే ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఎందుకు ఉలిక్కివడుతున్నారని మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రశ్నించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తాను కలెక్టర్‌కు లేఖ రాస్తే ఎమ్మెల్సీ స్పందించడం చాలా హాస్యాస్పదంగా ఉందని, ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక శాసనసభ్యునిగా నా ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వ అధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. అందులో భాగంగానే కలెక్టర్‌కి లేఖ రాయడం జరిగిందని అన్నారు. తాపేశ్వరం రహదారిలో ఆంక్షలు విధించడానికి కారణం ఏమిటి? ఎవరైనా టెక్నికల్ ఒపినియన్ ఇచ్చారా లేకపోతే కలెక్టర్ రోడ్డు ఆపమని ఆర్డర్ ఇచ్చారా? లేదా కనీసం ఆర్.డి.ఓ ఆర్డర్ ఇచ్చారా? గత ప్రభుత్వంలో చాలా రోడ్లు వేశారు. అప్పుడు ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులు లేవని, కానీ నేను లెటర్ రాస్తే ఎందుకు అంత ఉలిక్కిపాటు అని ఆయన ప్రశ్నించారు. మీకు నిజంగా మండపేట ప్రజల మీద అభిమానం ఉంటే విద్యార్థులు, రోగులు ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి వెళ్ళలంటే ఆర్.టి.సి బస్సు ఏర్పాటుచేసి, ఆసుపత్రికి వెళ్ళేవారికి, విద్యార్థులకు కాలేజి సమయంలో తాపేశ్వరం ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర నుండి పెకేటిపాకల మీదుగా మేర్నిపాడు, జేగురుపాడు మీదుగా రాజమండ్రి తీసుకెళ్లవచ్చు, అదేవిధంగా మండపేట వచ్చేవారికి కూడా ప్రత్యేమ్నయం చూపించి తీరనిలని డిమాండ్ చేసారు. చిల్లర రాజకీయాలు నేను చేయడం లేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులే మూసివేయవలసిన అవసరం లేని రోడ్డును మూసివేసి చిల్లర రాజకీయాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ రహదారి విషయంలో మతలబు ఏమిటో అర్థం కావటం లేదన్నారు. తాపేశ్వరం రహదారిలో కొన్ని లారీలు తిరగడానికి అధికారులు ఏ విధంగా అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. లారీలకు ఇచ్చినప్పుడు ఆర్.టి.సి బస్సులకు ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. నిర్మాణ పనులు ఒక ప్రక్క చేస్తూ ఇంకో ప్రక్క ట్రాఫిక్ వెళ్ళడానికి అవకాశం ఉంది, వారంరోజులు పని చేసి, 15 రోజులు ఆపివేస్తే ఎప్పటికీ రహదారి నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. బి.టి రోడ్డు మూడు లేయర్లుగా వేయవలసిఉందని ఎందుకు బి.టి రోడ్డు మొదలుపెట్టకుండా ఎండాకాలం వచ్చేవరకు ఆగుతామని %మీాజ% గారు చెప్పుచున్నారో ఈ మతలబు ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. రోడ్డు మధ్యలో 400 మీటర్లు రోడ్డు వేయకుండా వదిలేశారు దానికి ఏ రకంగా చేస్తున్నారో, ఎందుకు నిర్ణయించలేదు పని అంత పూర్తిఅయ్యాక 400 మీటర్ల కోసం ఇంకో మూడు, నాలుగు నెలలు సమయం తీసుకుంటారా? 400 మీటర్ల కూడా వెంటనే కంటున్యూ గా చేయాలనీ డిమాండ్ చేసారు. మీరు పెత్తనం చేయడానికేనా, భాద్యత తీసుకోరా అని ఎమ్మెల్యే చురకలు అంటించారు. ఎమ్మెల్సీకి చిత్తశుద్ధి ఉంటే పనులు తొందరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 27న జెన్ కో మూడో యూనిట్ ప్రారంభం.. 31న అదానీకి అంకితం

● మండిపడ్డ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు (చైతన్యరథం) అక్టోబర్ 25:** అదానీకి అప్పజెప్పే కుట్రలో భాగంగానే రకరకాల సాకులతో సీఎం జగన్ ఈ నెల 27న మూడో యూనిట్‌ను ప్రారంభించి ఈ నెల 31న ఆదానీకి అంకితం చేయబోతున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరులో మంగళవారం సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పవర్ ప్లాంట్ కోసం భూములిచ్చిన గ్రామాల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. విశాఖలో కేంద్ర ప్రభుత్వ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తారు.. నెల్లూరులోనేమో రాష్ట్ర ప్రభుత్వ జెన్ కో ప్రాజెక్టును ప్రైవేటు పరం చేస్తున్నారు. విజయవంతంగా నడుస్తున్న అత్యాధునిక ఏపీ జెన్ కో ప్రాజెక్టును అదానీ పరం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు. 151 సీట్లతో ప్రజలు అధికారం ఇస్తే పరిపాలన చేతకాక చేతులెత్తేసి ప్రభుత్వ ప్రాజెక్టులను అదానీ చేతిలో పెట్టడం అన్యాయం. వైసీపీ అరాచక ప్రభుత్వంలో సవిటి కాలువ కాంట్రాక్టుకే పోటీ వచ్చే పరిస్థితి లేదు..ఇక అదానీ, జగన్ రెడ్డిని కాదని జెన్ కో ప్రాజెక్టుకు వేరేవాళ్లు టెండరు వేస్తారా ప్రశ్నించారు. నేలటూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య కృష్ణపట్నం థర్మల్ పవర్ స్టేషన్ కోసం రైతులు భూములు త్యాగం చేశారు. ఊళ్లకు ఊళ్లు జనం నిర్వాసితులుగా మారారు నిర్వాసితుల కుటుంబాలకు ఉద్యోగం దక్కలేదు..కాలుష్య ప్రభావిత గ్రామాల తరలింపు జరగలేదు..ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి..బ్రహ్మాండమైన ప్రాజెక్టు మాత్రం అదానీ చేతుల్లోకి వెళ్లిపోతోంది. ఈ ప్రాజెక్టులోని మొదటి రెండు యూనిట్లను వైఎస్సార్ చేపడితే మూడో యూనిట్ నిర్మాణం చంద్రబాబు నాయుడి హయాంలో ప్రారంభమైంది. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే దాదాపు 90 శాతం పూర్తయింది. మిగిలిన 10 శాతం పనులు పూర్తిచేయడానికి వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడున్నరేళ్లు పట్టింది. నిర్మాణం పూర్తయిన మూడో యూనిట్ ను జగన్మోహన్ రెడ్డి 27న ప్రారంభించి 31వ తేదీన అదానీకి అంకితం చేయబోతున్నారు. దేశంలోని మొదటిసారిగా కమిషన్ అయిన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ స్టేషన్ ఇది. వేల ఎకరాలు ఖాళీ చేయించి, 23 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో పూర్తయిన ప్రాజెక్టును నిర్వహణ పేరుతో అదానీకి అంకితం చేస్తున్నారు. 100 శాతం ఉత్పత్తితో విజయవంతంగా నడిచిన ప్లాంటును ఇప్పుడు అదానీపరం చేయడానికి 50 శాతం ఉత్పత్తి సామర్థ్యంతోనే నడుపుతున్నారు. హై గ్రాస్ కెలరిఫిక్ వాల్యూ ఉన్న బొగ్గు 30 శాతం వాడితే 100 శాతం విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది...కానీ ప్రభుత్వానికి అలాంటి బొగ్గును ఉత్పత్తి చేసే ఉద్దేశం లేకుండాపోయింది. కనీసం 80 శాతం సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి జరిగితే కూడా అదానీకి అప్పజెప్పడానికి సాకులు దొరకవు . అదానీకి ప్రాజెక్టును సమర్పించడం కోసమే ఆర్నెళ్ల క్రితం యాష్ మెయింటెనెన్స్ నిలిపేసి రెండు యూనిట్లలో ఉత్పత్తి నిలిచిపోయేలా చేశారు. ఆర్నెళ్ల క్రితం ఇక్కడి మంత్రి అనుచరులు ప్లాంటును బూడిదతో నింపేసి ఉత్పత్తి నిలిచిపోయేలా చేశారు...అలా చేస్తే ప్లాంటు ఉనికికే ప్రమాదమని ఇంజనీర్లు హెచ్చరించినా ఖాతరు చేయలేదు..ఇదంతా కుట్రలో భాగమే . ఏపీఈఆర్సీ యూనిట్ ఉత్పత్తి కోసం ఖర్చుకు రూ. 3.14 వరకు అనుమతినిస్తే ఇక్కడ రూ.2.70కే ఉత్పత్తి జరుగుతోంది. అక్కడ యూనిట్ కు 70 పైసలు మిగిలినప్పటికీ ఉత్పత్తి సామర్థ్యం తగ్గించడంతో మొత్తం యూనిట్లకు రూ.1.70 ఫిక్సిడ్ చార్జీలు పడుతున్నాయి. పాత టెక్నాలజీతో నడిచే విజయవాడ వీటీపీఎస్, కడప జిల్లా ముద్దనూరులోని ఆర్టీపీపీ ప్రభుత్వమే నిర్వహిస్తూ అన్ని వనతులు, అత్యాధునిక టెక్నాలజీ కలిగిన నేలటూరు ప్లాంటును మాత్రం ప్రైవేటు చేతిలో పెడుతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కనీసం మురుగు కాలువల నిర్మాణ కాంట్రాక్టుకు కూడా పోటీ వచ్చేవారు లేరు...ఇక అదానీ, జగన్మోహన్ రెడ్డిలను కాదని ఈ పవర్ ప్లాంటుకు వేరేవాళ్లు టెండర్ వేసే దమ్ముందా? ఇప్పటికే పోర్టును అదానీకి అప్పజెప్పేశారు..ఇప్పుడు థర్మల్ ప్లాంటును సమర్పించేస్తున్నారు...త్వరలో స్మార్ట్ మీటర్స్ కాంట్రాక్టును కూడా అదానీ చెప్పబోతున్నారట. నాణ్యమైన బొగ్గు 30 శాతం సరఫరా చేసినా తక్కువ ఖర్చుతో వంద శాతం సామర్థ్యంతో ఉత్పత్తి చేస్తామని ఇంజనీర్లు చెబుతున్నారు. విద్యుత్ కోతలతో రాష్ట్రమంతా అయోమయ పరిస్థితి నెలకొంది. విజయవంతంగా సాగుతున్న అతి పెద్ద పవర్ ప్రాజెక్టును ప్రైవేటు పరం చేసేస్తుండటం దురదృష్టకరమని సోమిరెడ్డి పేర్కొన్నారు.



## చిరు వ్యాపారికి నారా లోకేష్ ఆర్థిక సహకారం

● తోపుడు బండి అందజేత



**మంగళవారం (చైతన్యరథం) అక్టోబర్ 25:** దుగ్గిరాల మండలం,ఈమని గ్రామానికి చెందిన చిరు వ్యాపారి చొప్పర యేసుపాదం ఉల్లిపాయలు అమ్ముతూ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు, ఊరూరు తిరిగి ఉల్లిపాయలు అమ్ముకునుటకు మూడుచక్రాల రిక్షా బండిని అందజేయవలసినదిగా నారా లోకేష్‌కి అర్జీ రూపంలో విన్నవించుకోగా.. చొప్పర యేసుపాదం జీవనోపాధి నిమిత్తం మండల పార్టీ నాయకులచే మూడుచక్రాల ప్లాట్ఫారం రిక్షాను అందజేయించారు. చొప్పర యేసుపాదంకు మూడుచక్రాల ప్లాట్ఫారం రిక్షాను అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని అనిత, ఈమని గ్రామ పార్టీ అధ్యక్షులు కాబోతు దేవదాసు, మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చొప్పర రోశయ్య, దుగ్గిరాల మండల కమిటీ సభ్యులు బుల్లబ్బాయి, మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు విజయబాబు, చుక్కపల్లి వారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కంచర్ల మోహన్రావు, కాబోతు, జనార్దన్‌రావు, కేసంనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మీడియాను భయపెట్టాలనుకోవడం జగన్‌రెడ్డి నియంతృత్వ ధోరణికి నిదర్శనం

● మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 25:** టీవీ5 చైర్మన్ బీ.ఆర్ నాయుడుకి సీఐడీ నోటీసులు ఇవ్వడంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన కృష్ణ మండిపడ్డారు. ఈ మేరకు జగన్‌రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగన్‌రెడ్డి నియంతృత్వ ధోరణికి ఇది నిదర్శనమన్నారు. అమరావతి రైతుల పాదయాత్రకు మద్దతు తెలిపేందుకు వచ్చిన టీవీ5 చైర్మన్ బీ.ఆర్ నాయుడుపై కక్షసాధింపు చర్యలు కింద రెండున్నర ఏళ్ల క్రితం కేసులో ఇప్పుడు నోటీసులు ఇవ్వడం దేశంలో ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. మీడియాను భయపెట్టాలనుకోవటం జగన్‌రెడ్డి ప్రభుత్వ పతనానికి నాంది పలకడేమన్నారు. కోర్టులు ఎంత చెప్పినా ప్రభుత్వ తీరు మారడం లేదని ప్రజల భావప్రకటన స్వేచ్ఛను అడ్డుకున్నారు, ఇప్పుడు మీడియా స్వేచ్ఛను కూడా అడ్డుకుంటున్నారని అన్నారు. మూడు రాజధానులు అనే విష క్రీడకు ప్రజలను బలిచేస్తూ ప్రజల మనోభావాలతో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఆటలాడుతుంటే ప్రజల శ్రేయస్సు కోసం పాటువడుతున్న అమరావతి రైతులకు సంఘీభావం తెలపటానికి వచ్చిన వారిపై ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించి తప్పుడు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేసి అమరావతి యాత్రకు అడ్డుకట్ట వేయాలని అనుకోవడం దారుణమన్నారు. అమరావతి పాదయాత్రను అడ్డుకుని ఆనందం




పొందుతున్న వైసీపీ ఆనందం తత్కాలికమేనని రాష్ట్రవ్యాప్తంగా అమరావతికి రోజు రోజుకి మద్దతు పెరుగుతుందని దాన్ని తట్టుకోలేక సంఘీభావం తెలపటానికి వచ్చిన వారిని అడుగడుగునా అడ్డంకులు సృష్టించి, వారి మీద నిందలు వేస్తున్నారన్నారు . అమరావతి రైతుల మహా పాదయాత్ర పై వైసీపీ కుతంత్రాలు సాగవు. ఆంధ్రుల రాజధాని అమరావతే. అమరావతి మళ్ళీ ఊపిరి పోసుకుంటుంది. 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరుతుంది. నిజం, న్యాయం, త్యాగం, సంకల్పం ఉన్న అమరావతే నిలుస్తోందని మన్నవ మోహన కృష్ణ స్పష్టం చేశారు.



# వైఎస్ వివేకా హత్య వల్ల లబ్ధి ఎవరికి?

(A) ఎంపీ సీటు కావాలని అనుకునే వాడికి

(B) సియం సీటు కోసం

(C) పై రెండు


ART
రైతు చేనుకు కడప మీటరు!
ఒక్కో మీటరుకు రూ. 35,000 వ్యయం!
ARTIST
మోటార్లకు మీటర్లతో
లాభమని చెప్పండి
మేము మొదటి నుంచి చెప్పేది అదేగా..
మోటార్లకు మీటర్లు రైతుల మెడకు ఉరి
జగన్ రెడ్డికి లాభం...